# విశాల భారతి
తెలుగు దిన పత్రిక
epaper:vishalabharati.com
బుధవారం, హైదరాబాద్ 04.12.2024 | 24 క్యారెట్లు 80,215.00 | కిలో వెండి 1,07,000.00 | 32 °C | సంపుటి:3 | సంచిక:42
www.vishalabharati.com




# మరో ప్రాణాంతక వైరస్

- రువాండాలో విజృంభిస్తున్న 'మార్బర్గ్'
- వ్యాధిసోకి 15 మంది మృతి
- గబ్బిలాల నుంచి వ్యాపిస్తున్నట్లు నిర్ధారణ
- జ్వరం, తలనొప్పి, దగ్గు, దద్దర్లు లక్షణాలు
- 88 శాతం మరణించే ప్రమాదమంటున్న వైద్యులు

విశాలభారతి, నేషనల్ బ్యూరో:

మరోవ్యాధి ప్రపంచాన్ని కలవరపెడుతోంది. కరోనా దెబ్బ నుంచి పూర్తిగా కోలుకోకముందే మరా ప్రాణాంతకవ్యాధి ప్రబలిస్తోంది. రువాండా దేశంలో డేంజర్ వైరస్ సోకి పదుల సంఖ్యలో మనుషులు చనిపోవడం భయాందోళనకు గురిచేస్తోంది. రక్తనాళాలను నాశనం చేస్తూ రక్తస్రావానికి కారణమవుతున్న దీనికి 'మార్బర్గ్' అనే పేరు పెట్టగా ఈ వ్యాధి సోకి 15 మంది ప్రాణాలు కోల్పోయారు. వందలాది మందికి ఈ వైరస్ సోకి ఉంటుందని రువాండ అధికారులు భావిస్తున్నారు.

**88 శాతం మరణమే**

విపరీతమైన జ్వరం, రక్తధారలకు కారణమవుతున్న ఈ వైరస్ ను బ్లీడింగ్ ఐ వైరస్ అని కూడా పిలుస్తారు. ఈ వైరస్ సోకితే 88 శాతం మరణం సంభవించే ఛాన్స్ ఉందని నిపుణులు చెబుతున్నారు. గబ్బిలాల్లో ఈ మార్బర్గ్ వైరస్ సహజంగా ఉంటుంది. ఇది ఎబోలా జాతికి చెందింది. ఇప్పటికే ఓరోపైచ్ జ్వరం, ఎంపాక్స్‌కు కారణమయ్యే వైరస్‌లు ఆఫ్రికాలోని 17 దేశాల్లో విస్తరించాయి. దీంతో ప్రయాణికుల రాకపోకలపై అక్కడి ప్రభుత్వాలు మార్గదర్శకాలు విడుదల చేశాయి.

**తలనొప్పి, దగ్గు, జ్వరం..**

అయితే మార్బర్గ్ వైరస్‌కు కూడా దాదాపు ఎబోలా వైరస్ వల్ల కలిగే లక్షణాలే ఉంటాయి. ఇది సోకినప్పుడు జ్వరం, తలనొప్పి, దగ్గు, చలి, గొంతునొప్పి, దద్దర్లు, కండరాల నొప్పి వస్తాయి. అంతేకాదు కొన్నిసార్లు

..మిగతా 2 లో

# గ్లోబల్ సిటీగా హైదరాబాద్

- న్యూయార్క్, టోక్యో తరహాలో అభివృద్ధి
- మౌలిక వసతుల కల్పనకు రూ. 7 వేల కోట్లు
- ముచ్చర్లలో 50వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ
- హైదరాబాద్ కు కిషన్ రెడ్డి చేసిందేమిటి?
- మూసీ నిద్ర పేరుతో డ్రామాలాడుతున్నారు
- మోడీని ఒప్పించి నిధులు తేవాలి
- నగర అభివృద్ధిపై బీఆర్ఎస్, బీజేపీ దొందూ దొందే
- కేసీఆర్ గాలి మాటలు చెప్పారు
- నేను తాత, తండ్రి పేరు చెప్పి కుర్చీలో కూర్చోలేదు
- అభివృద్ధికి అడ్డుపడే వారిని ఎలా అడ్డుకోవాలో తెలుసు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు



" హైదరాబాద్ ను గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. న్యూయార్క్, టోక్యో తరహాలో హైదరాబాద్‌ను విశ్వనగరంగా అభివృద్ధి చేస్తామన్నారు. ప్రపంచంతో పోటీపడేలా హైదరాబాద్‌ను అభివృద్ధి చేస్తున్నామన్నారు. హైదరాబాద్ మహా నగరంలో మౌలిక వసతుల కల్పనలకు రూ.ఏడు వేల కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఎస్టీపీలు, ఫ్లై ఓవర్లు, డ్రైన్ల అభివృద్ధికి అనేక చర్యలు తీసుకుంటున్నామని సీఎం తెలిపారు. ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా ఆయన హైదరాబాదులో నిర్వహించిన రైజింగ్ వేడుకల్లో పాల్గొన్నారు.

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

"ప్రజా పాలన కోసం ఏడాది క్రితం ప్రజలు తీర్పు ఇచ్చారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాం. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిధిని పెంచాం. మెట్రోను హైదరాబాద్‌కు తీసుకొచ్చింది కాంగ్రెస్సే. రాష్ట్ర ఆదాయంలో 60 శాతం హైదరాబాద్, రంగారెడ్డి నుంచే వస్తుంది. రీజినల్ రింగ్ రోడ్డు తెలంగాణకే మణిహారం. రూ.35 వేల కోట్లతో 360 కి.మీ రీజినల్ రింగ్ రోడ్డుకు ప్రయత్నిస్తున్నాం. ఇబ్రహీం పట్నంలో అంతర్జాతీయ పండ్ల మార్కెట్‌ను నిర్మించబోతున్నాం. ఓఆర్ఆర్‌కు అనుబంధంగా ముచ్చర్ల ప్రాంతంలో ఫ్యూచర్ సిటీ నిర్మిస్తాం. 40 నుంచి 50 వేల ఎకరాల్లో

..మిగతా 2 లో

# రేపటి నుంచే ఇందిరమ్మ ఇళ్లు

- సీఎం రేవంత్ చేతుల మీదుగా శ్రీకారం
- మొదటి విడతలో 4.5 లక్షల ఇళ్లు మంజూరు
- నియోజకవర్గానికి 3500 చొప్పున కేటాయింపు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- డిసెంబర్ 5న యాప్ ప్రారంభం

2 లో





## భారత సైన్యం చేతికి నాగాస్త్ర

- జీపీఎస్‌తో పర్ఫెక్ట్ ఎటాక్
- స్వదేశీ పరిజ్ఞానంతో తయారు
- రాత్రి వేళల్లోనూ కచ్చితత్వంగా దాడి

2 లో



## వెనక్కి తగ్గిన షిండే

- మహా సీఎంగా ఫడ్నవీస్ పేరు
- డిప్యూటీ సీఎంలుగా షిండే, పవార్
- బీజేపీకి 22 కీలక శాఖలు ..
- హోంశాఖ కాషాయపార్టీ వద్దే
- స్పీకర్ పోస్ట్, మండలి చైర్మన్ పదవి కూడా
- చర్చలు కొలిక్కి వచ్చినట్లు కథనాలు

2 లో

# తెలంగాణలో ఇకపై 'బిల్డ్‌నౌ'


- సర్కారు విప్లవాత్మక నిర్ణయం
- 5 నిమిషాల్లో డ్రాయింగ్ స్క్రూటినీ
- భవన నిర్మాణ అనుమతులకు కొత్త యాప్
- ఇళ్ల అమ్మకాల్లో ముందంజలో హైదరాబాద్
- వినియోగదారులకు మెరుగైన సేవలు
- ఐటీ, పరిశ్రమల మంత్రి డి. శ్రీధర్‌బాబు



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

సెక్రటేరియట్ లో బిల్డ్ నౌ అనే యాప్ ను అందుబాటులోకి తీసుకువచ్చారు మంత్రి శ్రీధర్ బాబు. తెలంగాణ ప్రభుత్వం యొక్క నూతన సమగ్ర భవనాలు , లేఅవుట్ల ఆమోదానికి సంబంధించిన వ్యవస్థ బిల్డ్ నౌ. ఇది అత్యాధునిక ప్రజాపాలన దిశగా ఒక విప్లవాత్మక అడుగు. భారతదేశంలోనే వేగవంతమైన డ్రాయింగ్ స్క్రూటినీ వ్యవస్థ ఇది. ఈ నూతన వ్యవస్థ విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టబోతోంది. అనుమతులు, డ్రాయింగ్ స్క్రూటినీ ప్రాసెసింగ్ సమయాన్ని వారాల నుంచి నిమిషాలకు తగ్గిస్తుంది. పనితీరులో ఇది ఒక బెంచ్ మార్క్ గా నిలుస్తుంది. ఈ అత్యాధునిక వ్యవస్థ

..మిగతా 2 లో



# నారాయణ కాలేజీలో టార్చర్

- బాత్రూంలో ఉరి వేసుకుని ఇంటర్ విద్యార్థి సూసైడ్
- అన్నోజిగూడ క్యాంపస్‌లో ఘటన
- లెక్చరర్ వేధింపుల వల్లేనంటూ పేరెంట్స్ ఆరోపణ
- కాలేజీ ప్రిన్సిపాల్‌పై బంధువుల దాడి

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

పిల్లలకు మంచి చదువులు అందించాలని తల్లిదండ్రులు పెద్దపెద్ద కార్పొరేట్ కాలేజీల్లో చేర్పిస్తున్నారు. డాక్టర్లు, సాఫ్ట్‌వేర్ ఇంజనీరు అవ్వాలని ఆశపడుతూ.. వారి భవిష్యత్తును అంధకారం చేయటంతోపాటు పిల్లల్ని చేజేతులా కోల్పోతున్నారు. ఇలాంటి ఘటనలు భాగ్యనగరంలో ఇప్పటి వరకు ఎన్నో చూసి ఉంటాము. నారాయణ, శ్రీచైతన్య కాలేజీలో


..మిగతా 2 లో



# సగం వాటా నీళ్లు ఇవ్వాల్సిందే..

- గోదావరి-కావేరి అనుసంధానంపై తెలంగాణ సర్కారు స్పందన
- జాతీయ జల అభివృద్ధి సంస్థకు విన్నపం
- 148 టీఎంసీల్లో సగం కేటాయించాలని విజ్ఞప్తి
- 42 టీఎంసీలకు మించి ఇవ్వలేమన్న కేంద్ర జలశక్తి శాఖ
- నెలాఖరులో మరోసారి సమావేశం

2 లో



## హైడ్రా యాక్షన్ రీస్టార్ట్

- రూ.50 కోట్ల నిధులు మంజూరు
- ఉత్తర్వులు జారీ చేసిన పురపాలక శాఖ
- అల్మాస్‌గూడలో ఆక్రమణల కూల్చివేత
- అక్రమార్కుల్లో మొదలైన అలజడి

2 లో

# హరీశ్ మెడకు ఫోన్ ట్యాపింగ్ ఉచ్చు

- పంజాగుట్ట స్టేషన్‌లో కేసు నమోదు
- నా ఫోన్‌ను ట్యాప్ చేశారు
- నా భార్యతో జరిపిన సంభాషణ విన్నారు
- రాజకీయంగా అడ్డొస్తున్నాననే నాపై కక్ష
- సిద్దిపేటకు చెందిన చక్రధర్ గౌడ్ ఫిర్యాదు
- ఐటీ యాక్ట్ కింద కేసు పెట్టిన పోలీసులు
- రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామం
- త్వరలోనే అరెస్టు చేస్తారంటూ చర్చలు



**లక్ష కేసులు పెట్టినా భయపడను**

- ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకే కేసులు
- సీఎం రేవంత్‌కు హరీష్ రావు వార్నింగ్

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

మాజీ మంత్రి హరీశ్ రావు ఫోన్ ట్యాపింగ్ ఉచ్చులో చిక్కుకున్నారు. తాజాగా ఆయనపై పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. తన ఫోన్ ట్యాప్ చేశారని సిద్దిపేటకు చెందిన చక్రధర్ గౌడ్ అనే వ్యక్తి మంగళవారం నాడు జూబ్లీహిల్స్ ఏసీపీకి ఫిర్యాదు చేశారు. ఏడాది పాటు తన భార్యతో జరిపిన సంభాషణను సైతం బీఆర్ఎస్ హయాంలో విన్నారని సంచలన విషయాలు కాంగ్రెస్ నేత చక్రధర్ గౌడ్ వెల్లడించారు. బీఆర్ఎస్ హయాంలో తనపై అక్రమ కేసులు బనాయించి ఇబ్బంది పెట్టారని, తన ఫోన్ ట్యాప్

..మిగతా 3 లో

# మీసేవ ఆపరేటర్‌పై దాడి

- తీవ్రంగా ఖండించిన టీఎమ్ఓఏ
- కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్
- మీసేవ ఆపరేటర్ల రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని రిక్వెస్ట్



**విశాల భారతి, రంగారెడ్డి బ్యూరో:** రంగారెడ్డి జిల్లాలోని సుచిత్ర గవర్నమెంట్ ఈసేవలో ఆపరేటర్‌పై దాడి జరిగింది. తమ పని చేయలేదంటూ గుర్తు తెలియని వారు ఆపరేటర్‌పై దాడికి పాల్పడ్డారు. దీనిపై తెలంగాణ మీ సేవ ఆపరేటర్స్ అసోసియేషన్ (TMOA) మంగళవారం ఓ ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేసింది. మీసేవ కేంద్రంలో ఆపరేటర్‌పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించింది. భవిష్యత్తులో ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరింది. ''మీసేవ ఆపరేటర్ల రక్షణ చట్టాన్ని'' ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఇదే విషయమై మీసేవ కమిషనర్, మంత్రిని కలిసి ఇలాంటి దాడులు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరతామని తెలిపింది. టీఎంఓఏ రాష్ట్ర అధ్యక్షులు బత్తుల జీవన్ ప్రసాద్, ప్రధాన కార్యదర్శులు దాస జగదీశ్వర్, అజ్మాల్, రాష్ట్ర టెక్నికల్ ప్రిసిడెంట్ బూర ఆశ్విన్ ఈ సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.

## హరీశ్ మెడకు ఫోన్ ట్యాపింగ్ ఉచ్చు

మొదటిపేజీ తరువాయి

చేసి వేధింపులకు గురిచేశారని చక్రధర్ గౌడ్ ఆరోపించారు. గత ఎన్నికల సమయంలో సిద్దిపేటలో వార్ రూమ్ ఏర్పాటు చేసి రాధాకిషన్ రావు, భుజంగ రావు, ప్రణీత్ రావు నా ఫోన్ ట్యాప్ చేశారని.. హరీష్ రావు నా ఫోన్ టాపింగ్ చేయించాడని చక్రధర్ గౌడ్ తెలిపారు. హరీశ్‌రావుకు రాజకీయంగా అడ్డు వస్తున్నానని తనపై కక్ష పెంచుకున్నాడని తెలిపారు. చక్రధర్ గౌడ్ ఫిర్యాదుతో మాజీ మంత్రి హరీశ్‌రావుతో పాటు టాస్క్‌ఫోర్స్‌లో పనిచేసిన రాధాకిషన్ రావుపై కూడా కేసు నమోదైంది. 120 (బీ), 386,409,506 , రెడ్ విత్ 34, ఐటీ యాక్ట్ సెక్షన్ల కింద పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేశారు.బీఆర్ఎస్ కీలక నేత, మాజీ మంత్రి హరీశ్‌రావుపై కేసు నమోదు కావడం రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటుచేసుకునే అవకాశాలున్నట్లు కనిపిస్తున్నాయి. త్వరలో హరీశ్‌ను అరెస్టు చేస్తారా..? అని పొలిటికల్ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

# అంగవైకల్యం మనోస్థైర్యానికి అడ్డుకాదు

- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**కాప్రా,విశాలభారతి:** కాప్రా పట్టణ వికలాంగుల సమాఖ్య ఆధ్వర్యంలో హెచ్ బీ కాలనీ డివిజన్ ఫేజ్ 1 గ్రౌండ్ లో నిర్వహిస్తున్న ప్రపంచ వికలాంగుల దినోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు జెరిపోతుల ప్రభుదాస్, పన్నాల దేవేందర్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ వికలాంగుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ అంగవైకల్యం మనోస్థైర్యానికి అడ్డు కాదని ఎంతో గొప్ప గొప్ప విజయాలు సాధించి ప్రపంచ స్థాయిలో పేరు సంపాదించుకుని ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించిన వారిలో దివ్యాంగులది ప్రత్యేక మరియు విశిష్టమైన స్థానం అని, మనిషి అనుకోవాలి గాని ఏదైనా సాధించగలను అనే పట్టుదల మనస్తైర్యం ఆత్మవిశ్వాసం వికలాంగులకు ఉంటుందని ఆ యొక్క ఆత్మవిశ్వాసం సాధారణ మనుషులమైన మనకు ఎంతో ఆదర్శప్రాయమని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో వికలాంగులకు ప్రత్యేక స్థానాన్ని ఇస్తూ గతంలో 500 రూపాయలు ఉన్న వికలాంగుల పెన్షన్ 4016 రూపాయలు చేసి వారి యొక్క ఆత్మస్థైర్యాన్ని పెంచి వారి కాళ్ళ పైన వారు నిలబడి జీవన విధానాన్ని మెరుగుపరుచుకునే విధంగా కేసీఆర్ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుందని అలాగే ప్రభుత్వ పథకాల సంబంధించిన ఏ పథకమైన దివ్యాంగులకు ముఖ్య పాత్ర ముందు ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది కెసిఆర్ డబుల్ బెడ్ రూమ్ పథకంలో కూడా వికలాంగులు రెండు మూడు మరియు ఆపై అంతస్తులకు చేరుకోవడం చాలా ఇబ్బందికరమైన విషయం గా పరిగణించి మొదటి అంతస్తులో వారికి ప్రాధాన్యత ఇచ్చి ఇళ్ల పంపిణీ చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చేతుల మీదుగా కాప్ర పట్టణ వికలాంగుల సమాఖ్య వారు అందిస్తున్న రెండు ట్రై సైకిల్, రెండు వీల్ చైర్స్, రెండు ట్రైపాడ్, 200 మందికి దుప్పట్లు, ప్రత్యేకంగా వికలాంగుల కోసం బ్యాంకు నుండి 12 లక్షల రూపాయలు మూడు గ్రూపులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, కాప్రా డిప్యూటీ కమిషనర్ జగన్, ప్రాజెక్ట్ ఆఫీసర్ దామోదర్ రెడ్డి, కమ్యూనిటీ ఆర్గనైజర్లు, వికాసం రిసోర్స్ పర్సన్స్, రిసోర్స్ పర్సన్స్, నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి, దండెం నరేందర్, కాప్రా పట్టణ వికలాంగుల సమాఖ్య అధ్యక్షులు ఎండి బాబు జాని, ఉపాధ్యక్షులు లక్ష్మి, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ మరియు ఆంజనేయులు, పాండు నాయక్, నరసింహ, కమిటీ సభ్యులు మల్లారెడ్డి, సుజాత, నాగరాణి, మనీషా మరియు కాప్రా పట్టణ వికలాంగులు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాపాలన విజయోత్సవాల్లో మాజీ కేంద్ర మంత్రి వేణు, మానాల మోహన్ రెడ్డి

**బాల్కొండ, విశాల భారతి** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ప్రజాపాలన సంవత్సరకాలం పూర్తి చేసుకున్న సందర్భంగా నిజామాబాద్ నగరంలో 40వ డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ శివ చరణ్ నిర్వహించిన విజయోత్సవ సభలో ముఖ్య అతిథిగా మాజీ కేంద్ర మంత్రి సముద్రాల వేణు గోపాల్ తో కలిసి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన అంతమై ప్రజాపాలన సంవత్సరకాలం పూర్తి చేసుకుందని తెలిపారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, సిఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన ఒక్కొక్క హామీని నెరవేరుస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ హామీల పేరిట ప్రజలను మోసం చేసిందిని తెలిపారు. ఈ కార్యక్రమంలో నుడ చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కేశ వేణు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్,రాష్ట్ర ప్రచార కమిటీ మెంబర్ జావిద్ అక్రమ్, జిల్లా ఎన్ఎస్యుఐ అధ్యక్షుడు వేణు రాజ్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ తోనే ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధి సాధ్యం

- ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్, విశాలభారతి:** తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్న సందర్భంగా ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి, నియోజకవర్గ కోఆర్డినేటర్ శ్రీనివాస్ తో కలిసి మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పాలన అంటేనే ప్రజాపాలనని, అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మొదలుపెట్టారన్నారు. దేశంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ఏకకాలంలో 21వేల కోట్లతో రైతు రుణమాఫీ చేసిన సర్కార్ రేవంతన్న సర్కార్ అని పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. గతంలో ప్రతిపక్ష ఎమ్మెల్యేలున్న చోట ఒక్క రూపాయి నిధులు కూడా వచ్చేవి కావని. కానీ ఉప్పల్ నియోజకవర్గ ప్రజల మీద ఉన్న ప్రేమతో సీఎం రేవంతన్న ఈ ఏడాదిలోనే ఏకంగా 200కోట్ల నిధులు ఇచ్చారని పరమేశ్వర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గంలోని ప్రతి డివిజన్ లో ప్రజా పాలన ఉత్సవాలు చేయాలని. ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పథకాలను వివరిస్తూ, రాబోయే రోజుల్లో చేసే పనులను వివరించాలని మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ,చర్లపల్లి ,కాప్రా డివిజన్ కార్పొరేటర్లు రజిత పరమేశ్వర్ రెడ్డి ,బొంతు శ్రీదేవి ,స్వర్ణరాజ్ శివమణి ,ధనపాల్ రెడ్డి ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు తొఫిక్ ,కంది ఆగి రెడ్డి ,కృష్ణ రెడ్డి ,సుధాకర్ రెడ్డి ,చెన్ రెడ్డి రఘు పతి రెడ్డి ,తావీడబోయిన గిరిబాబు,సీత రామ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రాజేందర్,బజారు జగన్నాథ్ గౌడ్ ,రాఘవ రెడ్డి ,లింగంపల్లి రామకృష్ణ ,గడ్డం యాదగిరి ,ఉప్పల్ నియోజకవర్గం అన్ని డివిజన్ అధ్యక్షులు బాకారం లక్ష్మణ్ ,నాగ శేషు రాధా కృష్ణ, కిరణ్,తదితరులు పాల్గొన్నారు



## వికలాంగులకు 4 వేలకు పెన్షన్ అందించిన ఘనత కెసిఆర్ దే

- కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్ పల్లి,విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ వికలాంగులకు అండగా నిలిచి దేశంలో ఎక్కడ లేని విధంగా రెండు వందల రూపాయల పెన్షన్ నాలుగు వేల రూపాయలు అందించిన ఘనత కేసీఆర్ కే దక్కుతుంది అని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు.కూకట్ పల్లి నియోజక వర్గంలోని కే.పి.హెచ్.బి కాలని డివిజన్ లో వికలాంగుల దినోత్సవం సందర్భంగా మల్టిపర్పస్ ఫంక్షన్ హాలులో జిహెచ్ఎంసి వారి ఆధ్వర్యంలో వికలాంగులకు సైకిళ్లను , చేయూత పరికరాలను వికలాంగుల గ్రూపులకు వడ్డీలేని 10 లక్షల రూపాయలు చెక్కులను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేతుల మీదుగా అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కేసీఆర్ వికలాంగులను గుర్తించి రెండు వందల పెన్షను నాలుగు వేలు చేసిన ఘనత కేసీఆర్ కే దక్కుతుంది. నియోజక వర్గంలో వికలాంగులను దృష్టిలో పెట్టుకొని లక్ష రూపాయల విలువగల మోటారు వాహనాలను అందించామని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మందడి శ్రీనివాసరావు, శిరీష బాబురావు, మహేందర్, జిహెచ్ఎంసి అధికారులు పాల్గొన్నారు.



## ఘనంగా కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ సంబరాలు

**కూకట్ పల్లి,విశాలభారతి:** కూకట్పల్లి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ సంబరాలు అంబరాన్నంటాయి. తెలంగాణా లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవ సంబరాలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ మేరకు మంగళవారం మూసాపేట వై జంక్షన్ వద్ద కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలో నాయకులు ఉత్సవాలను ప్రారంభించారు. బండి రమేష్ స్థానిక నాయకులతో కలిసి కేక్ కట్ చేసి శ్రేణులకు పంచిపెట్టారు. అనంతరం అంబేద్కర్ వై జంక్షన్ లోని విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా రమేష్ మాట్లాడుతూ బీజేపీ టీఆర్ఎస్ నాయకులకు, వారి పాలనపై చాలెంజ్ చేశారు. వారు ఇచ్చిన హామీలపై అమలు చేయని హామీలపై ఎక్కడైనా ఎప్పుడైనా చర్చ కు సిద్ధమన్నారు. చార్జిషీట్ వేయాల్సివస్తే ముందుగా బిజెపి టీఆర్ఎస్ పార్టీల మీదే వేయాలన్నారు ధనిక తెలంగాణ రాష్ట్రాన్ని రూ 8 లక్షల కోట్ల అప్పులపాలు చేసిన చరిత్ర కెసిఆర్ ది అన్నారు. రూ 53 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసిన ప్రభుత్వం భారతదేశంలోనే ఎక్కడా లేదన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను అమలు చేసి చూపిస్తుందన్నారు. పేద ప్రజలకు ఎప్పుడు కాంగ్రెస్ పార్టీ మాత్రమే అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్యం శ్రీరంగం, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, శేరి సతీష్ రెడ్డి, నాగిరెడ్డి, వేణు లక్ష్మయ్య, డివిజన్ అధ్యక్షులు మహిళా అధ్యక్షులు, కార్యకర్తలు, సీనియర్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## స్థానిక ఎలక్షన్ల ముందు గ్రామీణ కాంగ్రెస్ లో గ్రూపు వార

**నర్సింహుల పేట, విశాలభారతి:** మండలంలోని పెద్ద నాగారం గ్రామపంచాయతీలో కాంగ్రెస్ గ్రూప్ వార్ జోరుగా కనబడుతుంది. ఇందుకు నిదర్శనం సోమవారం నాడు జిల్లా మండల స్థాయి నాయకుల ఆధర్యంలో బాణాల ప్రవీణ్, ను గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా ఎన్నుకోబడడం జరిగింది. కానీ ఒకరోజు గొడవకం ముందే మంగళవారం నాడు మరలా జిల్లా. మండల. స్థాయి నాయకుల ఆధర్యంలో మరో వర్గం సభ్యులు గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షునిగా. చల్లమల్ల నరేష్, ను ఎన్నుకోవడం నూతన అధ్యక్షుడు ఎవరనేది ఇప్పుడు హాట్ టాపిక్ గా మారనుంది.




విశాల భారతి
తెలుగు దిన పత్రిక
బుధవారం,
04.12.2024
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com

vishalabharathi Telugu Daily


## ఉచిత వైద్య శిబిరాన్ని కార్పొరేటర్ సుజాత నాయక్



**ఎల్బీనగర్, విశాలభారతి:**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వ ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా ఉత్సవాలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ తెలిపారు. డివిజన్ పరిధిలోని వార్డు కార్యాలయంలో జిహెచ్ఎంసి సిబ్బంది కోసం ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆమె ముఖ్య అతిథిగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంవత్సర కాలంలో ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ప్రభుత్వం ముందుకెళుతుందన్నారు రైతుల కోసం అనేక పథకాలను ప్రారంభించడంతో పాటు అవి అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి సిబ్బంది, కాంగ్రెస్ నాయకుడు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

### నేడు ఆమనగల్లు కల్వకుర్తి మార్కెట్ కమిటీల ప్రమాణ స్వీకారం

**ఆమనగల్లు, విశాల భారతి :**
నేడు ఆమనగల్లు, కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీల నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చెప్పారు. ఉదయం 10 గంటలకు ఆమనగల్లు మార్కెట్ కమిటీ, 12:30 గంటలకు కల్వకుర్తి కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు విచ్చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.



# కాంగ్రెస్ సర్కార్‌పై పోరుకు బీజేపీ సిద్ధం

- ప్రజలను చైతన్య పరిచేందుకు ప్రజాయాత్రలు
- ఈనెల 5 నుంచి బైక్ ర్యాలీలు- నోముల దయానంద్‌గౌడ్

**తుర్కయంజాల్, విశాలభారతి:**
ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, ఏడాది పాలనలో రేవంత్ సర్కార్ ఒక్క హామీని నిలబెట్టుకోలేదని బీజేపీ సీనియర్ నాయకులు నోముల దయానంద్‌గౌడ్ ఆరోపించారు. తుర్కయంజాల్‌లోని ఎస్ఎస్ఆర్ గార్డెన్స్‌లో బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన దయానంద్‌గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్‌పై విడతలవారీ పోరాటం చేసేందుకు బీజేపీ సిద్ధమైందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు, డిక్లరేషన్లన్నీ నీటిమూటలే అయ్యాయని అన్నారు. కాంగ్రెస్ వైఫల్యం, నెరవేరని హామీలు, మరచిపోయిన వాగ్దానాలపై ప్రజలను చైతన్యపరిచేందుకు అన్ని నియోజకవర్గాల్లో బీజేపీ ప్రజాయాత్రలు నిర్వహిస్తుందన్నారు. ఈనెల 5నుంచి మూడురోజుల పాటు బైక్ ర్యాలీలు నిర్వహిస్తామన్నారు. రేవంత్‌రెడ్డి నియంతృత్వ, అప్రజాస్వామిక, ప్రజావ్యతిరేక పాలనలో గోసపడుతున్న ప్రజలకు బీజేపీ భరోసానిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ సాయకులు పోరెడ్డి అర్జున్‌రెడ్డి, పొట్టి రాములు, వడ్డె పాపయ్యగౌడ్, గోగిరెడ్డి లచ్చిరెడ్డి, ధరావత్ శ్రీనివాస్‌నాయక్, తూళ్ల నర్సింహగౌడ్, అంజన్‌కుమార్‌గౌడ్, ఎన్. యాదగిరెడ్డి, అంజయ్యయాదవ్, గంట ప్రభాకర్‌రెడ్డి, రమాదేవి, శ్రీనివాస్‌రెడ్డి, ఎలిమినేటి నర్సింహారెడ్డి, నోముల కార్తీక్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





## తెలంగాణ ఉద్యమకారులను గుర్తించాలి

- నర్సింగోజు నరేష్ కుమార్

**మేడిపల్లి,విశాలభారతి:**
ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణ త్యాగం చేసిన కాసోజు శ్రీకాంత్ చారి వర్ధంతి సందర్భంగా తెలంగాణ న్యాయవాదుల జేఏసీ తరఫున నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో బిజెపి లీగల్ సెల్ రాష్ట్ర సభ్యుడు నర్సింగోజు నరేష్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కావడానికి మొదటి పునాది శ్రీకాంత్ చారి అని వారి కుటుంబాన్ని ఈ రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమాలు చేసిన ఉద్యమకారులను గుర్తించి న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరాడు. ఈ కార్యక్రమంలో పీఠం ప్రదీప్ కుమార్, రంగారెడ్డి జిల్లా కోర్ట్ బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యుడు బోరంపేట వంశీకృష్ణ, చుంచు బాల్ రెడ్డి, శాగంటి రవి, ప్రశాంత్ పాల్గొన్నారు




## బోడుప్పల్ లో జానీ గురుస్వామి ఆద్వర్యంలో నిత్య అన్నదానం

**మేడిపల్లి,విశాలభారతి:**
బోడుప్పల్ మున్సిపల్ కార్పోరేషన్లోని వెంకట్ రెడ్డి కాలనీ లో గల శ్రీ మల్లిఖార్జున స్వామి(పాత) దేవాలయంలో 30 రోజులు నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా మంగళవారం మైసగళ్ళ జానీ గురుస్వామి ఆద్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా గురుస్వామి మాట్లాడుతూ మాల ధారణ స్వాములకు 30 రోజుల పాటు అన్నదానం నిర్విరావంగా కోనసాగుతుందన్నారు.41 రోజులపాటు దీక్షను కొనసాగిస్తున్న స్వాములకు కఠిన నియమాల్లో భిక్షకు అధిక ప్రాధాన్యత ఉందన్నారు.ప్రతి ఒక్కరు భక్తి భావన కలిగి ఉండాలని పేర్కొన్నారు.కొన్ని ఏళ్లుగా సాగుతున్న ఈ కార్యక్రమం వేల మంది భక్తులకు ఉపయోగపడుతుందని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని మైసగళ్ళ జానీ గురుస్వామి కోరారు.అన్నదాన కార్యక్రమంలో పెద్ద ఎత్తున్న స్వాములు పాల్గోన్నారు.

## నాగమణిది ముమ్మాటికీ కులదురహంకార హత్యే

- నిందితుడిని కఠినంగా శిక్షించాలి
- సీపీఎం



**తుర్కయంజాల్, విశాలభారతి:**
ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్‌లో సోమవారం జరిగిన కానిస్టేబుల్ నాగమణిది కులదురహంకార హత్యేనని, నిందితుడిని కఠినంగా శిక్షించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్ అన్నారు. దళిత యువకుడు శ్రీకాంత్‌ను పెళ్లి చేసుకుందనే అక్కసుతోనే నాగమణిని నిందితుడు పరమేష్ దారుణంగా నరికిచంపాడని ఆరోపించారు. కులం తక్కువవాడిని పెళ్లి చేసుకోవడమే కాకుండా ఆస్తిలో వాటా తీసుకుంటుందనే ఈ ఘాతుకానికి పాల్పడ్డాడని అన్నారు. కులాంతర వివాహాలు చేసుకుంటున్నవారికి ప్రోత్సాహం, రక్షణ లేకపోవడం దారుణమని అన్నారు. నాగమణి హత్యను ప్రోత్సహించినవారిపైనా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిందితుడు పరమేష్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుతో పాటు హత్యా నేరం కింద కేసులు నమోదు చేయాలని కోరారు. అలాగే నాగమణి భర్త శ్రీకాంత్‌కు ప్రభుత్వం రక్షణకల్పించి, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.




## 'నీటి వనరులను పరిశుభ్రంగా ఉంచుదాం'

**తుర్కయంజాల్, విశాలభారతి:**
నీటివనరులను కాపాడుకోవాడం, వాటిని పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తుర్కయంజాల్ మున్సిపల్ చైర్ పర్సన్ మల్‌రెడ్డి అనురాధ రాంరెడ్డి అన్నారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా మూడోరోజు తుర్కయంజాల్ అంబేద్కర్ చౌరస్తా నుంచి మాసాబ్‌చెరువు వరకు ర్యాలీని నిర్వహించారు. కౌన్సిలర్లు, అధికారులు, పాఠశాల విద్యార్థులతో కలిసి మాసాబ్‌చెరువులో పేరుకుపోయిన వ్యర్థాలను, ప్లాస్టిక్‌ను తొలగించారు. ఈ సందర్భంగా అనురాధ రాంరెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ పరిశుభ్రతను పాటించాలని సూచించారు. నీటి వనరుల్లో వ్యర్థాలను వేయొద్దన్నారు. రాష్ట్రవ్యాప్తంగా చెరువుల పరిరక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని అన్నారు. అనంతరం తొర్రూరులోని ఫంక్షన్ హాల్‌లో పారిశుధ్య సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, రక్షణ పరికరాలు అందజేశారు. రేడియం ఆప్రాన్స్, బ్లౌసులు, మాస్కులు, బూట్లు పంపిణీ చేశారు. వారిని సన్మానించి, కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ గుండ్లపల్లి హరితాధన్‌రాజ్‌గౌడ్, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కొశికె ఐలయ్య, కౌన్సిలర్లు నక్కా శివలింగంగౌడ్, నారని కవితాశేఖర్‌గౌడ్, కాకుమాను సునీల్, మేతరి అనురాధ దర్శన్, గుండా భాగ్యమ్మధన్‌రాజ్, కమిషనర్ అమరేందర్‌రెడ్డి, ఆర్వో శ్రీనివాస్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్, ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్ హరీశ్, ఇతర మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.




## అమీన్ పూర్ లో ప్రజా పాలన విజయోత్సవాలు

- పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ పాండురంగా రెడ్డి
- ర్యాలీ, మున్సిపల్ సిబ్బందికి హెల్త్ క్యాంపు, పిపిఈ కిట్ల పంపిణీ

**పటాన్ చెరు,విశాలభారతి:**
అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలో ప్రజా పాలన విజయోత్సవాలు ఘనంగా నిర్వహించారు. అర్బన్ డే వేడుకలో భాగంగా మున్సిపల్ కార్యాలయం నుండి మహాత్మా గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి హాజరయ్యారు. అనంతరం మున్సిపల్ సిబ్బందికి ఎస్ఎల్జి హాస్పిటల్స్ నిజాంపేట్ వారి సహకారంతో హెల్త్ క్యాంపు, మున్సిపల్ సిబ్బందికి పిపిఈ కిట్ల పంపిణీ చేశారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో 9 మహిళ సంఘాల సభ్యులకు ఒక కోటి 5 లక్షల రూపాయల విలువైన అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, కౌన్సిలర్ భాశేటి కృష్ణ, కల్పనఉపేందర్ రెడ్డి, కొల్లూరి గోపాల్, ప్రమోదర్ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు తలారి రాములు, మున్సిపల్ ఆర్ఓ మధుసూదన్ రెడ్డి, టిపిఓ పవన్, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.






## దివ్యాంగుల సంక్షేమానికి పెద్దపీట

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా దివ్యాంగులకు పరికరాల పంపిణీ

**పటాన్ చెరు,విశాలభారతి:**
దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం, ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా పటాన్ చెరు డివిజన్ పరిధిలోని జిహెచ్ఎంసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పటాన్ చెరు సర్కిల్ పరిధిలోని 3 డివిజన్లకు సంబంధించిన 225 మంది దివ్యాంగులకు 17 లక్షల 97 వేల రూపాయలతో కొనుగోలు చేసిన వినికిడి యంత్రాలు, వీల్ చైర్లు, చేతి కర్రలు, ట్రై సైకిళ్లను స్థానిక ప్రజాప్రతినితో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. శారీరక లోపాలను అధిగమించి నేడు దివ్యాంగుల సైతం అన్ని రంగాల్లో దూసుకొని వెళ్తున్నారని తెలిపారు. ఆత్మవిశ్వాసానికి ప్రతీక దివ్యంగులని అన్నారు. నియోజకవర్గంలోని దివ్యాంగుల సంక్షేమానికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. గతంలో 400 మంది దివ్యాంగులకు నాలుగు కోట్ల రూపాయల సొంత నిధులతో ద్విచక్ర వాహనాలను అందించామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మెట్టు కుమార్ యాదవ్, సింధు ఆదర్శ్ రెడ్డి, పుష్ప నగేష్, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, సిఐ వినాయక్ రెడ్డి, అఫ్జల్, పాల్గొన్నారు.






## శ్రీకాంత చారి ప్రాణత్యాగంతోనే ఉద్యమం ఉధృతం

- కాంగ్రెస్ నేత నీలం మధు ముదిరాజ్

**పటాన్ చెరు,విశాలభారతి:**
ప్రాణత్యాగం చేసి మలిదశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన మహనీయుడు శ్రీకాంతాచారి అని కాంగ్రెస్ పార్టీ నాయకులు నీలం మధు ముదిరాజ్ అన్నారు. మంగళవారం శ్రీకాంత చారి వర్ధంతిని పురస్కరించుకొని చిట్కుల్లోని ఎన్ఎంఆర్ క్యాంప్ కార్యాలయంలో శ్రీకాంత్ చారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం సాగుతున్న సమయంలో ఉద్యమాన్ని అణచడానికి అప్పటి సమైక్యాంధ్ర పాలకులు పన్నాగాలు చేస్తుంటే.. తన ఆత్మబలిదానంతో జై తెలంగాణ నినాదాలతో ఉద్యమకారుల్లో స్ఫూర్తినింపారని కొనియాడారు. ఆనాడు ఆ మహనీయుడు ఆత్మబలిదానంతో తెలంగాణ సమాజమంతా ఉవ్వెత్తున ముందుకు కదలి ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఉద్యమాన్ని ఉధృతం చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన ఉద్యమకారుల కుటుంబాలను రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి గౌరవిస్తుందన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
బుధవారం,
04.12.2024
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
vishalabharathi Telugu Daily


## అక్రమ ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత



**ధర్పల్లి, విశాల భారతి:**

ధర్పల్లి మండలం రామడుగు గ్రామంలో సోమవారం రాత్రి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేశామని ధర్పల్లి ఎస్సై రామకృష్ణ తెలిపారు. రెవెన్యూ అధికారుల అనుమతితో ఇసుక తరలించాలని, అలా కాకుండా ఎవరైనా అక్రమంగా ఇసుక తరలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు

# కనుల పండువగా శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం

- భక్తులతో కిటకిటలాడిన చొక్కయ్య గుట్ట
- కల్యాణోత్సవంలో పాల్గొన పలువురు రాజకీయ ప్రముఖులు



**బాల్కొండ, విశాల భారతి**

వేద పండితుల మంత్రోచ్చారణలు, భక్తుల జయజయ ధ్వానాల మధ్య శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం కనుల పండువగా సాగింది. భీమ్‌గల్ పట్టణంలోని చొక్కయ్య గుట్టపై జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామి వారి కళ్యాణం రమణీయంగా జరిగింది. బోదిరే గల్లి సంఘం,ఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఉత్సవమూర్తులను ముస్తాబు చేసి అంగరంగ వైభవంగా భాజ భజంత్రీల మధ్య వేదపండితులు స్వామి వారి కళ్యాణం జరిపారు. బ్రహ్మోత్సవాలు చివరిరోజు కావడంతో ఈ తంతును తిలకించేందుకు భక్తులు భారీగా తరలిరావడంతో చొక్కయ్య గుట్ట గోవిందా గోవిందా నామస్మరణతో మారుమ్రోగింది. గుట్టపై పెద్ద ఎత్తున అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఉత్సవం ముగిసిన అనంతరం విగ్రహా మూర్తి దేవతలను సుందరంగా అలంకరించి రథంపై చేర్చారు. చొక్కయ్య గుట్టపై నుండి గ్రామ లాయనికి భక్తులు డప్పులచప్పులతో, భాజ భజంత్రీల నడుమ విగ్రహామూర్తిలను చేర్చడంతో బ్రహ్మోత్సవాలు ముగిశాయి.

**స్వామి వారి కల్యాణోత్సవంలో ప్రముఖులు**

శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవంలో పలువురు రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి,రాష్ట్ర విత్తన అభివృద్ధి చైర్మన్ అన్వేష్ రెడ్డి పాల్గొని స్వామివారి ఆశీర్వాదం తీసుకొని,తీర్థ ప్రసాదం స్వీకరించారు.



## మెగా పశువైద్య శిబిరాన్ని ప్రారంభించిన జిల్లెల్ల రాములు

**కల్వకుర్తి విశాల భారతి**

మండల పరిధిలోని జిల్లెల్ల విజయ డైరీ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా పశువైద్య శిబిరాన్ని మంగళవారం గ్రామ మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యుల బృందంతో పాటు, విజయ డైరీ నిర్వాహకులు వీరెడ్డి శ్యాం సుంధర్ రెడ్డి, గ్రామ ఆలయ కమిటీ ఛైర్మెన్ కొమ్మగోని రవిగౌడ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎముక శ్రీహరి, కుర్వ సంఘం అధ్యక్షులు చిక్కొండ బీరయ్య, నాప మల్లయ్య, చిక్కొండ శ్రీశైలం, చిక్కొండ బీరయ్య, చిక్కొండ సత్తేల్, చిక్కొండ శివ, నాప ఆంజనేయులు, నాప బిక్షపతి, చిక్కొండ సత్తయ్య, వీరెడ్డి అంజిరెడ్డి, వీరెడ్డి రంగారెడ్డి, డొక్కా బాల్ రాజ్, తాడెం ఆంజనేయులు, పిప్పల్ల రామస్వామీ తదితర రైతులు పాల్గొన్నారు.



## లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి

**ఆమనగల్లు, విశాలభారతి :**

ఈ నెల 14వ తేదీన జరగనున్న జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా పోలీస్ కోఆర్డినేషన్ తో సమావేశం నిర్వహించారు. కక్షిదారులు రాజీ ద్వార తమ కేసులను పరిష్కరించుకోవాలని రాజీమార్గమే రాజ మార్గమని ఆమనగల్లు ప్రధమ శ్రేణి న్యాయమూర్తి కాటంbస్వరూప తెలిపారు. కక్షిదారులు రాజీకొరకు లోకాదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఏపీపీ ఆమనగల్లు బి కార్తీక్, సీఐ ఆమనగల్లు బి ప్రమోద్ కుమార్, సిఐ కడ్తాల్ శివప్రసాద్, సిఐ మాడుగుల జగదీష్,ఎక్సైజ్ సీఐబద్యానాథ్ చౌహన్, ఎస్ఐలు బి వెంకటేష్,జగదీష్, ఏ శ్రీకాంత్, కోర్ట్ సిబ్బంది కోర్ట్ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.



## బాలికల పాఠశాలకు వాటర్ పైప్ లైన్ ఏర్పాటు

**ఆమనగల్లు, విశాల భారతి :**

ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గత కొన్ని రోజులుగా మంచినీటి సౌకర్యం లేక పాఠశాల విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న వార్డ్ కౌన్సిలర్ చెక్కల లక్ష్మణ్ వాటర్ పైప్ లైన్ పనులను మరమ్మత్తు చేయించారు. దీంతో విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి ఉన్నారు.



## వెల్ జాల్ గ్రామాన్ని మండలంగా ప్రకటించాలి

- బిజెపి నాయకుల డిమాండ్

**కల్వకుర్తి విశాల భారతి**

రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలో ఉన్న వెల్జాల గ్రామాన్ని వెంటనే మండలంగా ప్రకటించాలని వెల్జాల్ గ్రామ బిజెపి అధ్యక్షుడు కల్వకోలు యాదగిరి మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో వెల్ జాల్ గ్రామన్ని మండలం చేస్తానని అనటంతో వెల్ జాల్ గ్రామన్ని ఏకగ్రీవంగా బిఆర్ఎస్ పార్టీకి అప్ప చెప్పడం జరిగిందని.. కానీ ఐదు సంవత్సరాల కాలంలో వారు ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేకపోయారని యాదగిరి విమర్శించారు. భౌగోళికంగా అన్ని వసతులు ఉన్న వెల్జాల గ్రామం మండలం కావటానికి అనుకూల వాతావరణం ఉన్నగ్రామమని ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ నాయకులు స్పందించి వైజాగ్ గ్రామాన్ని మండలంగా ప్రకటించి అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. చుట్టూ పక్కల ఉన్న 8 గ్రామాల ప్రజలు నిత్యం అవసరాల నిమిత్తం వెల్జాల్ గ్రామానికి రాకపోకలు సాగిస్తుంటారు చుట్టుపక్కల గ్రామాలకు వాణిజ్యం, రవాణా, వ్యాపార సదుపాయాలు గల ఏకైక గ్రామం వెల్దామని ఆయన పేర్కొన్నారు. నిజాం ప్రభుత్వ కాలంలోనే వెల్ జాల్ లో పోలీస్ స్టేషన్ కలదని, చుట్టూ పక్కల దూర ప్రాంతాలు నాగర్ కర్నూల్, కల్వకుర్తి, జడ్చర్ల, అచ్చంపేట, సుదూర ప్రాంతాలకు ఏకైక పోలీస్ స్టేషన్ వెల్ జాల్ లోనే ఉండేదని అన్నారు. నిజాం ప్రభుత్వ కాలంలో ఆర్థిక రెవెన్యూ డివిజన్ గా కూడా వెల్ జాల్ గ్రామం విరాజిల్లిందన్నారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణాయ రెడ్డి స్పందించి.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి వెల్ జాల్ గ్రామన్ని మండలంగా ఏర్పాటు చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మొర్చా అధికార ప్రతినిధి సురెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మైనారిటీ జిల్లా అధ్యక్షుడు సాదక్ అలీ, మండల ప్రధాన కార్యదర్శి సుదర్శన్, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి శేఖర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు రఘువెందర్, మాజీ గ్రామ అద్యక్షుడు ఇంజమూరి నర్సింహా, యువ నాయకుడు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ యార్డులలో సిసి కెమారా పెట్టాలి

- సీఐటీయూ డిమాండ్

**సూర్యాపేట, విశాల భారతి**

తెలంగాణ రాష్ట్రంలో రెండవ అతి పెద్ద వ్యవసాయ మార్కెట్ లో ప్రతి షెడ్ లో సిసి కెమెరాలు పెట్టాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వేంకటేశ్వర్లు వ్యవసాయ మార్కెట్ సెక్రటరిని కోరారు. మంగళవారం మార్కెట్ స్వీపర్లతో మార్కెట్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా నెమ్మాది మాట్లాడుతూ సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ లో రైతుల దగ్గర కోని కాంట వేసి బస్తాలు కుట్టి షెడ్ లో పెట్టిన తర్వాత 39 ధాన్యం బస్తాలు దొంగిలించారని దానికి కారణం స్వీపర్లు అని వారికి రావాల్సిన రోజూ వారి కూలీ కమీషన్ దార్లు ఇవ్వకుండా పోయిన వడ్ల బస్తాలు దొరికిన తర్వాతనే మీ కూలీ ఇస్తా అని ఆపడం ఏమిటని నెమ్మాది ప్రశ్నించారు. ఒక్క షెడ్ కింద ఉండే ఇద్దరు మహిళా స్వీపర్లు 39 బస్తాలు దొంగతనం చేసే అవకాశం ఉంటుందా అని నెమ్మాది అన్నారు. ఖరీదు దారి గుమాస్తాలు, మిల్లు గుమాస్తాలకి తెలవకుండా ఎలా బస్తాలు మాయం అయ్యాయో ఇంత వరకు ఎందుకు మార్కెట్ సెక్రటరీ తేల్చడం లేదో చెప్పాలన్నారు. ఎవ్వరో చేసిన నేరానికి మహిళా స్వీపర్లను బాధ్యులను చేయడం తగధని, ప్రతీ సారి సీజన్ లో మార్కెట్ కు వచ్చే ధాన్యం బస్తాలు మాయం అవుతున్నాయని, ధానికి కారణం స్వీపర్లని అనటం ఆనవాయితీగా వస్తోందని ఆన్నారు. వెంటనే ధాన్యం బస్తాలు మాయం కావటం పై విచారణ చేసి దోసులని శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపేందర్, జ్యోతి, గురవయ్య, సుశీలమ్మ, పద్మ,తదితరులు పాల్గొన్నారు.

## డీసీఎంఎస్ ఆధ్వర్యంలో 15840 క్వింటాళ్ల వరి ధాన్యం కొనుగోలు

- 960క్వింటాళ్ల సన్న వడ్లు సేకరణ
- సమావేశంలో ముదిమాణిక్యం సెంటర్ ఇన్చార్జ్ చీల లక్ష్మారెడ్డి వెల్లడి

**చిగురుమామిడి, విశాల భారతి:**



రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముదిమాణిక్యం గ్రామంలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో 15840 క్వింటాళ్ల వరి ధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు చేశామని డీసీఎంఎస్ సెంటర్ ఇన్చార్జి చీల లక్ష్మారెడ్డి తెలిపారు. మంగళవారం వారు కొనుగోలు సెంటర్ వద్ద విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కొనుగోలు సెంటర్ విజయవంతంగా నడిచేందుకు సహకరించిన రైతులకు, హమాలీలకు, అధికారులకు లక్ష్మారెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. రైతులు నాణ్యమైన వరి ధాన్యాన్ని తీసుకురావడంతో, ధాన్యం తూకంలో ఎలాంటి కటింగులు లేకుండా కొనుగోలు చేయడం జరిగిందన్నారు. 960క్వింటల్లా సన్న వరి ధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు చేసినట్లు లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. గ్రామంలోని దాదాపు 3వందల మంది రైతుల వద్ద నుండి వరి ధాన్యాన్ని సేకరించామని, దాదాపు 2వందల మంది రైతులకు ధాన్యం విక్రయించిన డబ్బులను రైతుల అకౌంట్లో ప్రభుత్వం వేసిందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రైతులు విక్రయించిన రెండు రోజుల్లోనే రైతుల ఖాతాలో డబ్బులు జమ అయ్యాయని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని లక్ష్మారెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 2లక్షల రూపాయల రుణమాఫీ చేసిందని, గతంలో రైతులు ధాన్యం అమ్ముకోవాలంటే నానా ఇబ్బందులు పడేవారు అని లక్ష్మారెడ్డి గుర్తు చేశారు. ఈ సమావేశంలో సెంటర్ సిబ్బంది కోనేటి రాజు,స్వాతి,ఉన్నారు.



## భీమ్‌గల్ మున్సిపల్ లో ఒక కోటి 85లక్షల చెక్కుల పంపిణీ

**బాల్కొండ, విశాల భారతి**

ప్రజాపాలన విజయోత్సవంలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు భీమ్‌గల్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ రామకృష్ణ తెలిపారు. పట్టణంలో మెప్మా ఆధ్వర్యంలో మహిళా సంఘం సభ్యులకు, వీధి వ్యాపారులకు మంజూరైన ఒక కోటి 85లక్షల రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం బోయిగల్లీ రోడ్డుపైన చెత్త వెయ్యవద్దని కాలనీ వాసులకు అవగాహన కల్పించడం, ప్రతిజ్ఞ చేయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కన్నె ప్రేమలత, సురేందర్ మేనేజర్ నరేందర్, కౌన్సిలర్ సిహెచ్ గంగాధర్, దారావత్ లింగయ్య,సతీష్ గౌడ్,కాంగ్రెస్ నాయకులు జె.జె నర్సయ్య,సురేందర్,అనంతరావు, నల్లూరి శ్రీనివాస్,సాదుల్ల,వాక మహేష్, నాగేంద్రబాబు,మున్సిపల్ సిబ్బంది,మెప్మా సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**బాల్కొండ, విశాల భారతి**

భీమ్‌గల్ మండలం పల్లికొండ గ్రామంలో బాల్కొండ నియోజకవర్గం ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ ఆధ్వర్యంలో మంజూరైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను గ్రామంలో ఎనిమిది లబ్ధిదారులకు కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. బాబానగర్ గ్రామంలో గ్రామ నాయకులు ఇద్దరికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు సిఎం రేవంత్ రెడ్డి, బాల్కొండ ఇంచార్జ సునీల్ కుమార్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగాధర్,రాజేష్, కిషన్,అశోక్, నర్సయ్య,చందు,సురేష్, మహిపాల్,సిద్దపల్లి రాజేందర్,దేవన్ పల్లి సంతోష్,సిద్దపల్లి పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.




## గగన్ మహల్ మైదానంలో 10న ఆటల పోటీలు

- టీయన్జిఓస్ కార్యవర్గ సమావేశం
- డా ఎస్ఎమ్ హుస్సేని

**హైదరాబాద్, విశాలభారతి:**

జిల్లా కేంద్రంలో టీయన్జిఓస్ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ప్రధాన కార్యదర్శి డా ఎస్ఎమ్ హుస్సేని ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పలు అంశాలపై చర్చించారు. తరువాత వివిధ యూనిట్స్ అధ్యక్ష, కార్యదర్శులతో డిసెంబర్10 న గగన్ మహల్ మైదానంలో11వ స్పోర్ట్స్, గేమ్స్ 2024 ప్రారంభ వేడుకల్లో ముఖ్య అతిథిలుగా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి విక్రమ్ కుమార్, అసోసియేట్ అధ్యక్షులు కే.ఆర్.రాజ్ కుమార్, కోశాధికారి బాలరాజ్,సభ్యులు ఉమర్ ఖాన్, కుర్రాడి శ్రీనివాస్, నరేష్ కుమార్, ఖాలీద్ అహ్మద్, వైదిక్ శాస్త్ర, గీత సింగ్, శ్రీధర్ నాయుడు, మాజీ కార్యదర్శి ప్రభాకర్, కేంద్ర సంఘా నాయకులు కొండల్ రెడ్డి, గవర్దన్ రెడ్డి, ముహమ్మద్ నజీర్, సిటీ అధ్యక్షులు శ్రీకాంత్, పీ.ఆర్.ఓ.జహంగీర్ అలీ, ముహమ్మద్ వహీద్ పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
బుధవారం,
04.12.2024
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com


## సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



**వేల్పూర్ విశాల భారతి**

వేల్పూర్ మండలం పచ్చల నడుకుడా గ్రామంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసినందువల్ల అలాగే వివిధ అనారోగ్య కారణాలవల్ల చికిత్స పొందుతున్న వ్యక్తులకు సీఎంఆర్ఎఫ్ కింద నిధులు మంజూరు చేస్తున్న సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి రాష్ట్ర సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. ఇందులో భాగంగా సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన చెక్కులను వసంతకు 42,000, నల్లవెల్లి వంశీకి 40 వేల రూపాయలు, రాజ వేణి పోషణకు 26 వేల రూపాయలు, బోన్ల సాయన్నకు 22,000, చెక్కులను అన్వేష్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు టక్కరి గంగాధర్ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వేల్పూర్ లో వికలాంగుల దినోత్సవం



**వేల్పూర్ విశాల భారతి**

వేల్పూర్ మండల కేంద్రంలోని ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యా వనరుల కేంద్రంలో వికలాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ముఖ్య అతిథిగా ఎంపీడీవో బాలకిషన్ ఎంఈఓ రేణుక హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికలాంగులు అంగవైకల్యం ఉందని బాధపడొద్దని ఆత్మస్థైర్యంతో అన్ని రంగాలలో ముందుకు వెళ్లి ఎన్నో బహుమతులు పొందారని ప్రపంచ స్థాయిలో వికలాంగులు దేనికి తక్కువ కాదని అన్నారు. మనోధైర్యంతో ముందుకు వెళ్లాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు కార్యక్రమాలను నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐ ఈ ఆర్ పి శైలజ మౌలిక, ఫిజియోథెరపిస్ట్ అరుణ, తదితరులు పాల్గొన్నారు.

## నిఘా ఉన్న ప్రాంతాలలో సీసీ కెమెరాలు తప్పనిసరి



- **నేరాల కట్టడికి పటిష్ట నిఘా**
- **అడిషనల్ డిసిపి రామ్ కుమార్**

**ఆమనగల్లు, విశాల భారతి :**

నేరాల కట్టడికి గట్టి చర్యలు తీసుకుంటున్నామని శంషాబాద్ జోన్ అడిషనల్ డిసిపి రామ్ కుమార్ చెప్పారు. మంగళవారం ఆమనగల్లు పోలీస్ స్టేషను సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం పోలీసు సిబ్బంది సంక్షేమాలను, కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. నేరాలను అదుపు చేసేందుకు పోలీస్ శాఖ అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. పటిష్ఠ నిఘా ఉన్న ప్రాంతాలలో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. ఏ సమస్య ఉన్నా పోలీస్ స్టేషన్లకు ధైర్యంగా వచ్చి ఫిర్యాదు చేయాలని, సత్వర న్యాయం అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించామన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామీణ ప్రాంతాల్లో సైబర్ నేరాలపై అవగాహన కల్పించి సైబర్ నేరాల కట్టడానికి కృషి చేయాలన్నారు. ప్రజలకు శాంతి భద్రత కల్పించడంలో ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు సీఐ ప్రమోద్ కుమార్, ఎస్ఐ వెంకటేష్ పాల్గొన్నారు.

## శ్రీకాంత్ చారి త్యాగం మరువలేనిది



**తొర్రూర్, విశాలభారతి:**

మలిదశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన అమరవీరుడు శ్రీకాంత్ చారి త్యాగం తెలంగాణ ప్రజలు మరువలేరని ఎస్టియు మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు కొరవి సుధాకరాచారి తెలిపారు. శ్రీకాంతాచారి 14 వ వర్ధంతిని పురస్కరించుకొని హరిపిరాల ఉన్నత పాఠశాలలో మంగళవారం భోజన విరామ సమయంలో శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాలవేసి ఉపాధ్యాయులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సుధాకరాచారి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎందరో అమరులు తమ ప్రాణత్యాగాలు చేశారని వారి త్యాగాలు మరవద్దు అన్నారు. తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన కాసోజు శ్రీకాంతాచారి ఉద్యమ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. శ్రీకాంత్ చారి వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరారు. ఈ సందర్భంగా శ్రీకాంతాచారిని స్మరిస్తూ ఆయనకు జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం బి. వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు ఏం రవి, మధుకర్ రెడ్డి, రాజేశ్వర్, నారాయణ, కుమార్, సంపత్ కుమార్, శంకర్, రవీందర్, తస్లీమా సుల్తానా, మహేందర్,సంపత్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం

**ఆమనగల్లు, విశాలభారతి :**



ఆమనగల్లు పట్టణంలోని అయ్యప్పకొండ వద్ద ఏలే శివ నరేష్ స్వామి అయ్యప్పస్వామి మహాపడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఎంతో భక్తి శ్రద్ధలతో, భజన కార్యక్రమలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలు మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు, గురుస్వామి తల్లోజు ఆచారి , ఆధ్యాత్మిక గురువులు శివనంద స్వామి విచ్చేసి స్వాములకు ,భక్తులకు ఆధ్యాత్మిక సందేశము చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు,హనుమాన్ స్వాములు,శివ స్వాములు, సన్నిదానం స్వాములు హాజరయ్యారు.

# శ్రీ చైతన్య కళాశాలలో ఘోరం

- **విద్యార్థులతో ప్రిన్సిపల్ అసభ్యకర ప్రవర్తన**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:**

శ్రీచైతన్య కాలేజ్ సిబ్బంది తీరుతో విద్యార్థులు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. విద్యార్థులను కళాశాల యాజమాన్యం, సిబ్బంది ప్రతిరోజూ వేధించడంతో పాటు,అనేక రకాల ఇబ్బందులకు గురిచేస్తున్నారనే ఆరోపణలున్నాయి. ప్రతిసారి శ్రీ చైతన్య కళాశాలలో విద్యార్థులు ఆత్మహత్యాయత్నాలకు, ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ముక్కు పచ్చలారని విద్యార్థులను కళాశాల యాజమాన్యం పెడుతున్న ఒత్తిడి,వేధింపుల వల్ల ప్రాణాలు పోగొట్టుకుంటున్న దాఖలాలు నిత్యం దర్శనమిస్తున్నాయి. కళాశాలలో భోజన, మంచి నీళ్ళ టాయిలెట్,వసతి కోసం విద్యార్థులకు కనీస సౌకర్యాలు లేవు.అయినా కూడా కళాశాల ఫీజుల దోపిడీ విపరీతంగా ఉందని,అధికంగా వసూలు చేస్తూ విద్యార్థులను మనోవేధనకు గురిచేస్తున్నారని,దీంతో విద్యార్థులు తమ తల్లిదండ్రులకు గోడును వెల్లబుచ్చుకోలేక ఆత్మహత్యలే శరణ్యమంటూ ఆత్మహత్యలకు పాల్పడుతున్నట్లు విద్యార్థి సంఘ నాయకులు ఆరోపిస్తున్నారు.శ్రీ చైతన్య సంస్థ కాలేజీ లు గత కొంతకాలంగా నిత్యం ఏదో ఒక వివాదంతో నిత్యం వార్తల్లో నిలుస్తున్నాయి.మదినాగూడ లోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థినిలను వేధించిన వైస్ ప్రిన్సిపల్ శివ విద్యార్థినిల పట్ల అసభ్యంగా ప్రవర్తించడంతో పాటు ఫోటోలు తీసి బెదిరించడం మార్కులు తగ్గిస్తానని పలు రకాలుగా ఇబ్బంది పెడూతున్నాడని స్టూడెంట్స్ ఆరోపించారు.ఈ విషయం పై విద్యార్థినిల తల్లి తండ్రులు కాలేజ్ యాజమాన్యానికి పిర్యాదు చేసిన పట్టించుకోవటం లేదని ఆరోపిస్తున్నారు.అవసరం లేకపోయినా 7గం వరకు స్టడీ అవర్స్ నిర్వహిస్తూ..మీ మొఖాలకూ ఐపీ ఎగ్జామ్సే ఎక్కువ ఇంకా మెయిన్స్ అవసరమా మీకు అని తిట్టేవాడని అంతేకాకుండా మంత్లీ 95% అటెండెన్స్ ఉండాలని లేకపోతే మర్క్స్ కట్ చేస్తామని పదే పదే బెదిరిస్తున్నారని విద్యార్థినిలు వాపోయారు. మంత్ టైమ్ లో కూడా ఇంటికి వెళ్లకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడనీ స్నాప్ చాట్ లో ఇబ్బందికరంగా చాట్ చేస్తూ, లైంగికంగ వేధింపులకు గురి చేస్తున్నాడు. విషయం తెలుసుకున్న మియాపూర్ ఎస్సై కోన వెంకట్ కాలేజ్ చేరుకుని విద్యార్థులతో మాట్లాడి జరిగిన విషయం తెలుసుకున్నారు విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తిస్తున్న కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ శివ ను సస్పెండ్ చేసి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని తల్లి తండ్రులు పలు విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నారు



ఇద్దరు సంఘాల నేతలతో మాట్లాడుతున్న పోలీసులు



కళాశాల ముందు ధర్నాకు దిగిన విద్యార్థి సంఘాల నేతలు



మదినగూడ లోని డేస్ కాలర్స్ శ్రీ చైతన్య కళాశాల

## తెలంగాణ తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారికి ఘన నివాళులు



**మునుగోడు, విశాలభారతి:**

తెలంగాణ తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి 15వ వర్ధంతి సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో మంగళవారం విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో బీసీ సంఘం మండల అధ్యక్షులు గుంటోజు వెంకటాచారి కాసోజు శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో శ్రీరామోజు శ్రీనివాస చారి చోల్లేటి ఈశ్వరయ శ్రీరామోజు గిరి చోళ్ళేటి నవీన్ బైరోజు నారాయణ ఆందోజు మునుగాల ఆనంతా చారి మల్లాచారి గుంటోజు కృష్ణ మూర్తి చోల్లేటి వెంకటేశ్వర్లు పోలోజు వెంకటేశ్వర్లు రాచకొండ సత్యనారాయణ చెన్నోజు శ్రీనివాస చారి విశ్వకర్మ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

## సిబ్బంది సమయపాలన పాటించాలి



- **డీఎంహెచ్ ఓ అప్పయ్య**

**భీమదేవరపల్లి, విశాల భారతి**

వైద్య ఆరోగ్యశాఖలో పనిచేసే ప్రతీ ఒక్కరు సమయపాలన పాటించాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి అప్పయ్య అన్నారు. మంగళవారం వంగర పీహెచ్సీని సందర్శించారు. విధులు నిర్వహిస్తున్న సిబ్బంది హాజరు, మందుల రికార్డులను ఫార్మసీలో ఉన్న మందులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వైద్యరంగంలో పనిచేసే సిబ్బంది బాధ్యతగా విధులు నిర్వర్తించాలని, పీహెచ్సీకి వచ్చే రోగులకు సేవాగుణంతో పనిచే యాలని అన్నారు. అనంతరం పీహెచ్ సి చుట్టూ శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పి హెచ్ సి కి సంబంధించిన పలు సమస్యలు డా. రెహమాన్ డిఎంహెచ్వో అప్పయ్య దృష్టికి తీసుకెళ్లారు. తప్పకుండా సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. అనంతరం సిబ్బంది డిఎంహెచ్వో ని సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రుబీనా, రవీందర్ రెడ్డి పిఎంఓ, వాణి పి హెచ్ ఎన్, మోహన్ ఎంపీ హెచ్ ఈ ఓ, సుధీర్ ,స్టాఫ్ నర్స్, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు కల్వకుర్తి మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం



**కల్వకుర్తి, విశాల భారతి**

కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం కల్వకుర్తి మార్కెట్ యార్డులో బుధవారం జరగనుంది. ఈ మేరకు ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. మంగళవారం సాయంత్రం ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ సీఐ నాగార్జున, మాజీ సర్పంచులు ఆనందకుమార్, భూపతిరెడ్డి వెల్దండ పిఏసిఎస్ వైస్ చైర్మన్ సంజీవ యాదవ్ సంతు యాదవ్ తదితర నాయకులు ఏర్పాట్లు పరిశీలించారు.

## బూడిగపాక అంజయ్య మృతి పార్టీకి తీరని లోటు



**మునుగోడు,విశాలభారతి:**

చొల్లేడు గ్రామానికి చెందిన బుడిగ పాక అంజయ్య మంగళవారం తెల్లవారు జామున 3:30 గంటలకి అనారోగ్యం కారణంతో మరణించారు. వారి కుటుంబానికి రూ.10, వేల ఆర్థిక సాయం కాంగ్రెస్ పార్టీ పక్షాన అందజేయడం జరిగింది. వారి నివాసంలో పార్థివ దేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బుడిగపాక రవి జనిగల సైదులు వనం యాదయ్య గోదల శంకర్ రెడ్డి జనిగల ముత్యాలు వంగూరి అశోక్ కదిరే లింగయ్య చిలుముల రుద్రయ్య బుడిగపాక అంజయ్య కాశయ్య ముత్తయ్య అంజయ్య కుమార్ తదితరులు పాల్గొన్నారు

## దివ్యాంగులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

- **పాలకీడు ఎంఈఓ ఇంజమూరి కాటయ్య**

**పాలకీడు, విశాలభారతి:**

మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పాలకీడు ఎంఈఓ ఇంజమూరి కాటయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కమలాకర్, ఎంపీడీవో లక్ష్మి ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా మంగళవారం ఎంఈఓ ఇంజమురి కాటయ్య మాట్లాడారు. దివ్యాంగులకు చేయూతను అందించాల్సిన బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. దివ్యాంగులు భవిష్యత్తులో అన్ని రంగాలలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. సుధా చంద్రన్ ,అజిత్ జోగి వారి స్ఫూర్తితో వారి భవిష్యత్తు బంగారు బాటలు వేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాన్ పహాడ్ హెచ్ఎం లింగయ్య, నాగమణి, స్వప్న, బాబు, అంజయ్య, రేష్మ , పాల్గొన్నారు.



## పేటలో కాసోజు శ్రీకాంతాచారికి ఘన నివాళులు

**సూర్యాపేట, విశాల భారతి**

తెలంగాణ తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి 15వ వర్ధంతి సందర్భంగా మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో విశ్వబ్రాహ్మణ సంఘం, కార్పెంటర్ యూనియన్ ఆధ్వర్యంలో కాసోజు శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించడం జరిగింది. నివాళులర్పించిన వారిలో విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు సలేంద్రా చారి, విశ్వబ్రాహ్మణ సూర్యాపేట పట్టణ అధ్యక్షులు అమరావతి శ్రవణ్, కార్పెంటర్ యూనియన్ పట్టణ అధ్యక్షుడు బైరోజు లింగాచారి, పోతుగంటి వీరాచారి, కూరెల్లి మనోహర్, శ్రీపాది జానకి రాములు, కేశవరపు కిరణ్, మేడారపు బ్రహ్మచారి, బహు రోజు ఉపేందర్, చేరాల పరిపూర్ణ చారి, బహు రోజు వెంకటాచారి, నర్సింగోజు వీరాచారి, ఓ రోజు వెంకటాచారి, చిలకమర్రి గోవిందా చారి, గడగోజు జయరాం, బహు రోజు పరమేష్ ఉన్నారు.

## రైతాంగానికి ఏమి చేశారని సంబరాలు

- కేంద్రం డిఏపి ధరలు తగ్గించాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

**సూర్యాపేట, విశాల భారతి**



ఎన్నికల ముందు రైతాంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా రైతుల సంబరాలు అని ప్రభుత్వం ఆర్భాటం చేయడంలో అర్థం లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి రాకముందు రైతాంగానికి రుణమాఫీ చేస్తామని చెప్పారని, సంవత్సరకాలం అవుతున్న నేటికీ పూర్తిస్థాయిలో రుణమాఫీ నోచుకోలేదన్నారు. రైతు భరోసా ఎకరాకు 15,000 చొప్పున ఇస్తామని చెప్పి నేటికీ ఇవ్వలేదన్నారు. రైతు పండించిన అన్ని రకాల పంటలకు 500 రూపాయలు బోనస్ ఇస్తామని చెప్పి నేడు సన్న రకాలకు మాత్రమే బోనస్ ఇస్తామనటం సిగ్గుచేటు అన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం డిఏపి ధరలను మూడుసార్లు పెంచడం మూలంగా రైతాంగంపై బస్తాకు 200 రూపాయలు భారం పడుతుందని, ప్రభుత్వం వెంటనే డి ఏ పి ఇతర ఎరువులు, పురుగుల మందులు సబ్సిడీ ధరకే ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక విధానాలు విడనాడకపోతే రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

## ఏబిసిడి వర్గీకరణ జరగకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం

- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దొబ్బల బాబు
- ముదిమాణిక్యం గ్రామ శాఖ అధ్యక్షుడిగా జేరిపోతుల రమేష్ ఎన్నిక

**చిగురుమామిడి, విశాల భారతి:**



ఏబిసిడి వర్గీకరణ జరగకుంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దొబ్బల బాబు తెలిపారు. మంగళవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం గ్రామంలో జరిగిన ఎమ్మార్పీఎస్ సమావేశానికి దొబ్బల బాబు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీలు వేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా జేరిపోతుల రమేష్ ను, ఉపాధ్యక్షులుగా బోయిని సంతోష్ తోపాటు పూర్తి స్థాయి కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి కాత మల్లయ్య,మండల ఉపాధ్యక్షులు బోయిని శ్రీనివాస్,బోయిని లక్ష్మణ్,జేరిపోతుల వెంకటస్వామి,కట్ల సుధాకర్,సదానందం,సురేష్, కుమార్, పోచయ్య,బాలయ్య, రాజయ్య, సంపత్, కొమురయ్య,తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన ఎమ్మెల్యే

**ఆమనగల్లు, విశాల భారతి :**

పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించడమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం అమనగల్లు పట్టణంలో మేడిగడ్డ తాండ కు చెందిన అనిత కు మంజూరైన అరవై వేల రూ"ల సీఎం సహాయ నిధి చెక్కును బాధితురాలి తరపున గ్రామస్థుడు అయిన విజయ్ రాథోడ్ కు ఎమ్మెల్యే చేతుల మీదుగా చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు చేయూతనిస్తూ, ప్రజా రోగ్యానికి సీఎం రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారన్నారు. నిరుపేదల అభివృద్ధియే లక్ష్యంగా అనేక సంక్షేమాలకు రూపకల్పన చేసి అమలు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ,పార్టీ అధ్యక్షుడు జగన్. ,బిచ్య నాయక్,మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి,మెకానిక్ బాబా, కృష్ణ, అలీ,మహేష్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



### మండల విద్యాధికారి ఆకస్మిక పర్యటన

**పాలకీడు విశాలభారతి:**



మండలం ప్రాథమిక పాఠశాల హన్మయ్యగూడెం ను మండల విద్యాధికారి ఇంజమూరి కాటయ్య ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను వారిచే చదివించి తెలుసుకున్నారు. ఉపాధ్యాయుడు గోలి తిరుపతి బోధన పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. తదనంతరం మధ్యాహ్న భోజనం నాణ్యత ను పరిశీలించారు. పాఠశాల అభివృద్ధికి పలు సూచనలు చేసి తల్లి దండ్రుల సమావేశాన్ని క్రమం తప్పకుండా నిర్వహించాలని వివరించారు. పాఠశాల రిజిస్టర్ లు పరిశీలించి తగు సూచనలు చేశారు



## ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- బీఆర్ఎస్ హామీల పేరిట ప్రజలను మోసం చేసింది
- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి

**బాల్కొండ, విశాల భారతి**



ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి అన్నారు. భీమ్‌గల్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన అంతమై ప్రజాపాలన సంవత్సరకాలం పూర్తి చేసుకుందని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర విద్యార్థుల,అమరవీరుల త్యాగాలను చూసిన సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తే,గతంలో అధికారంలో ఉన్న కేసిఆర్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి అన్ని రంగాలను విచిన్నం చేసి రాష్ట్ర పరిస్థితిని ఆగమ్యగోచరంగా మార్చారని ధ్వజమెత్తారు. కేసిఆర్ అధికారంలో ఉన్నప్పుడు విపరీతంగా పెంచిన బస్సు చార్జీల నుండి మహిళలకు విముక్తి చెందాలని ఉచిత బస్సు సౌకర్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అందించడం జరిగిందన్నారు.కేసిఆర్,మోడీ ఇద్దరు కలిసి 2014లో రూ.410 ఉన్న వంట గ్యాస్ సిలిండర్ను రూ.1100 తీసుకువస్తే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరకాలంలోనే రూ.500 అందిస్తున్నామని అన్నారు. పేద ప్రజలకు ఆసుపత్రిలో వైద్యం కొరకు తీసుకువచ్చిన ఆరోగ్యశ్రీని గతంలో బీఆర్ఎస్ అపహాస్యం చేస్తుంటే రేవంత్ రెడ్డి సిఎం కాగానే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 5లక్షలు ఉన్న ఆరోగ్యశ్రీని 10లక్షల వరకు పెంచారని తెలిపారు. రైతులకు 2లక్షల రుణ మాఫీ,రూ.500 బోనాసిస్తామని హామీ ఇచ్చి,ఇచ్చిన మాట ప్రకారం 2లక్షల రుణ మాఫీ,సన్న వడ్లకు బోనస్ ఇచ్చి మాట నిలబెట్టుకుందన్నారు.కాని బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం బోనస్ ఇవ్వదని ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడంతో కొందరు రైతులు వడ్లను ప్రైవేటు వ్యక్తులకు అమ్ముకున్నారు.వారి నష్టానికి బీఆర్ఎస్ నాయకులు కారణం కాద అని ప్రశ్నించారు.బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు 7లక్షల కోట్ల అప్పుతో పాటు,కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్, సిఎంఆర్ఎఫ్ వంటి బిల్లులను దాదాపు రూ.70వేల కోట్లు పెండింగ్లో పెట్టిందని అన్నారు.సిఎం రేవంత్ రెడ్డి కేసీఆర్ చేసిన అప్పులకు వడ్డీలు కడుతూనే గతంలో పెండింగ్లో ఉన్న బిల్లులను మంజూరు చేస్తూ ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నారని అన్నారు.గతంలో జిల్లాలో ప్రశాంత్ రెడ్డి, జీవన్ రెడ్డి, కవిత,గణేష్ గుప్తా సీఎంఆర్ఎఫ్ అప్లికేషన్లు తీసుకొని చెక్కులు ఇవ్వలేదని ఆరోపించారు. కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు 400 కోట్లు సీఎంఆర్ఎఫ్ కు మంజూరు చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సర కాలంలోనే 827 కోట్లు మంజూరు చేసిందన్నారు. గతంలో బీఆర్ఎస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఇస్తామని చెప్పి మోసం చేసిందన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఒక్కొక్క హామీని నెరవేరుస్తుంటే విమర్శలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు ప్రశాంత్ రెడ్డికి సిగ్గు లేదా అని ప్రశ్నించారు. టీఎస్పీఎస్సీని ఆట బొమ్మగా చేసి పేపర్ లీకేజీలతో విద్యార్థుల జీవితాలతో ఆడుకున్న నీచ చరిత్ర బీఆర్ఎస్ ప్రభుత్వానిది. టిఎస్పిఎస్సిని ప్రక్షాళన చేసి పునర్ధరించి నిరుద్యోగ యువత కొరకు 50వేల ఉద్యోగాలను నియమించిన ఘనత కాంగ్రెస్ పార్టీదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిపై,అమలు చేసిన సంక్షేమ పథకాలపై చర్చకు సిద్ధంగా ఉన్నామని అన్నారు.ప్రతిపక్షాలు,మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి బహిరంగ చర్చ సవాలును ఎందుకు స్వీకరించడం లేదని ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వంపై ఇష్టం వచ్చినట్టు విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బోదిరే స్వామి, వేల్పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సారెడ్డి, జిల్లా ఎన్ఎస్యుఐ అధ్యక్షుడు వేణు రాజ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంగా ప్రసాద్, డిసిసి డెలిగేట్ కుంట రమేష్, మాజీ ఎంపీపీ సురేందర్, నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాగేంద్ర, గోపాల్ నాయక్,రాజు ,కల్పన,గంగామణి, అవినాష్,బోజగౌడ్,చరణ్,రాజేష్,శ్రీను, సంతోషం,సురేష్,రమేష్, లింబద్రి, శంకర్,నితీష్,శివ క్రాంతి,కిసాన్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగాప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

**వాజేడు, విశాలభారతి:**

మండల కేంద్రం పరిధిలో కాచారం పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు ఆధ్వరంలో దివ్యాంగుల దినోత్సవం కార్యక్రమం నిర్వహింకారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమం తప్పకుండా రోజు పాఠశాలకు హాజరుకావాలని గవర్నమెంట్ వారు అందించే స్కాలర్షిప్ వంటి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి విద్యార్థులందరికీ తగిన ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో కాచారం ప్రధానోపాధ్యాయులు బి.శ్రీనివాసరావు, రాంబాబు, దుర్గానంద్, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ లక్ష్మి,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**శాలిగౌరారం, విశాలభారతి:**

శాలిగౌరారంలోని కేజీబివి పాఠశాలను, వల్లాలలోని ప్రభుత్వ మోడల్ స్కూల్ ను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేసి సంబంధిత ప్రిన్సిపాళ్ళపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మెనూ ప్రకారం భోజనం పెట్టాలని, పాఠశాల తరగతి గదులను, వంటగదులను, పరిశుభ్రంగా ఉంచాలని అదేశించారు. తరగతి లోకి వెళ్లి విద్యార్థులకు పాఠాలు భోదించారు. పాఠశాల నిర్వహణ పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. బాగా చదువుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని విద్యార్థులను కోరారు. ఆమె వెంట ఎంపీడీఓ గార్లపాటి జ్యోతి లక్ష్మి, మండల విద్యా శాఖ అధికారి మందుల సైదులు,డిటి వరప్రసాద్, ఆర్ ఐ అజారుద్దిన్, పాఠశాల ప్రిన్సిపాల్ ఉమాదేవి, కృష్ణ మోహన్ తదితరులు ఉన్నారు.



## బైండ్ల కులానికి న్యాయం చేయాలి

- బైండ్ల భవనీయ సంఘం

**తొర్రూరు, విశాలభారతి:**

సుప్రీం కోర్ట్ తీర్పు నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు ఏకసభ్య కమిషన్ నియమింకారు. ఈ సందర్భంగా ఏకసభ్య కమిషన్ జస్టిస్ షమీమ్ అక్తర్ గారిని కలిసి బైండ్ల కులాన్ని సామజికంగా, ఆర్థికంగా, విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయంగా వెనుకబడిన కులంగా గుర్తించాలని రాష్ట్ర కమిటీ సభ్యులతో కలసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కమిషన్ తో మాట్లాడుతూ 2011 జనాభా గణంకాల ప్రకారం కేవలం 19000 వేల జనాభా మాత్రమే బైండ్ల కులాన్ని చూపించారాని అవి తప్పుడు లెక్కలుగా పరిగణించి, ప్రస్తుతం జరుగుతున్న సర్వే ప్రకారం బైండ్ల జనాభాను పరిగణలోకి తీసుకొని సుమారు 6 లక్షల పైచిలుకు జనాభా కలిగిన బైండ్ల కులానికి న్యాయం చేయాలని అన్నారు. బైండ్ల పూజారులు గ్రామదేవతల పండుగలు చేసుకుంటూ జీవనం సాగిస్తారని తెలియయజేస్తూ కమిషన్ ముందు జమిడీక మరియు సుతి వాయిద్యాలతో బైండ్ల పూజారులైన రాష్ట్ర ఉపాధ్యక్షులు పులి యాదగిరి, ఏర్పుల ఎల్లయ్య, మరియు చిన్నపాక శంకర్ గార్ల చేత కళా ప్రదర్శన ఇప్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఏర్పుల భాస్కర్, రాష్ట్ర ముఖ్య సలహాదారులు చిట్టంపల్లి శ్రీనివాస రావు, రాష్ట్ర కోశాధికారి ముప్పాళ్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

## వాహనాలు తనిఖీ చేసినబయ్యారం ఎస్ఐ

- ఫెర్రీ పాయింట్స్ వద్ద కట్టుదిట్టమైన నిఘాను ఏర్పాటు చేశాం
- మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో విస్తృత తనిఖీలు
- ఈ బయ్యారం ఎస్ ఐ రాజ్ కుమార్

**పినపాక, విశాలభారతి:**



ఏడూళ్ళ బయ్యారం, ఎస్సై రాజ్ కుమార్ తన సిబ్బందితో పాటు టిఎస్ఎస్పీ సిబ్బందితో కలిసి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఈ బయ్యారం ఎక్స్ రోడ్డు వద్ద, మల్లారం, జానంపేట, దుగినెపల్లి, పలు ప్రాంతాలలో వాహనాల తనిఖీ చేపట్టారు. వ్యక్తుల వివరాలు తెలుసుకుంటూ వారి వెంట ఉన్న వస్తువులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై రాజ్ కుమార్ మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆకస్మిక తనిఖీలు, ఆర్ఓపి, ఏరియా డామినేషన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. తమ నివాస ప్రాంతాల్లో ఎవరైన కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించినట్లయితే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. మండలంలో ఉన్న అటవీ గ్రామాల నుండి ఎప్పటికప్పుడు సమాచారం సేకరిస్తూ ఉన్నామని అనుమానిత వ్యక్తులు ఎవరైనా గిరిజన గూడెల్లోకి వస్తే ఆశ్రమం కల్పించొదని సూచించారు. గోదావరి పరీవాహక ప్రాంతమైన ఫెర్రీ పాయింట్స్ వద్ద కట్టుదిట్టమైన నిఘాను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నట్టు తెలిపారు.







# హైదరాబాద్ నడిబొడ్డున పుష్ప వైల్డ్ ఫైర్ జాతర

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కథానాయకుడిగా డిసెంబర్ 5వ తేదీన భారీ అంచనాలతో పుష్ప 2 ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం అందరికీ తెలిసిందే. నేషనల్ క్రష్ రష్మిక మందన్నతో జంటగా నటిస్తూ సుకుమార్ దర్శకత్వంలో దేవిశ్రీ ప్రసాద్ సంగీత అందిస్తున్న చిత్రం ఇది. మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్ పై నవీన్ ఎర్నేని, రవిశంకర్ ఎలమంచిలి నిర్మాతలుగా సునీల్, ఫహాద్ ఫాసిల్, జగపతి బాబు, రావు రమేష్, అనసూయ భరద్వాజ్, ధనుంజయ తదితరులు కీలకపాత్ర పోషిస్తూ పాన్ ఇండియా స్థాయిలో భారీ బడ్జెట్ తో ఈ చిత్రం రానుంది. ఇప్పటికే ఈ చిత్ర టీజర్, ట్రైలర్ ప్రేక్షకులను ఎంతగానో మెప్పించాయి. అలాగే ఈ చిత్రం నుండి విడుదలైన నాలుగు పాటలు కూడా ఎంతో వేగంగా ప్రేక్షకుల మన్నన పొందాయి. ఇప్పటికే పాట్నా, చెన్నై, కొచ్చి, ముంబై నగరాలలో జరిగిన ఈ చిత్ర ఈవెంట్లకు ప్రేక్షకుల నుండి అపారమైన రెస్పాన్స్ రావడం జరిగింది. కాగా ఇప్పడు హైదరాబాదులో ఈ చిత్ర ఈవెంట్ జరుగుతుండగా ఎన్నడూ లేని విధంగా సుమారు 1000 మంది పోలీసులు ఈవెంట్ కు బలగంగా నిలవడం జరిగింది. ఐకాన్ స్టార్ట్ అల్లు అర్జున్ మాట్లాడుతూ... "అందరికీ నమస్కారం. పుష్ప1 పూర్తయ్యేప్పటికీ పుష్పా 2 కథను వినలేదు. కానీ పూర్తిగా నమ్మకం ఉంది పుష్ప 2 అస్సలు తగ్గేదేలే అని. ఇక్కడికి వచ్చేసాను ప్రతి ఒక్కరికి నా థాంక్స్. మూడు సంవత్సరాల క్రితం ఇదేవిధంగా పుష్ప 1 సినిమాకు ఫంక్షన్ చేశాం. మూడేళ్ల తర్వాత ఇప్పడు ఇలా కలుస్తున్నాం. నా ఆర్మీగా నేర్పించుకునే నా ఫాన్స్ అందరికీ లవ్ యు. ముందుగా మా నిర్మాతలు మైత్రి నవీన్ గారికి, మైత్రి రవి గారికి ధన్యవాదములు. వీళ్ళు కాకుండా ఇంకా ఏ నిర్మాతలు అయినా ఈ సినిమా తీయగలిగే వారు కాదు. మమ్మల్ని నమ్మి ఈ సినిమాపై కోట్లు ఖర్చు పెట్టినందుకు వారికి థాంక్స్. అలాగే మైత్రి మూవీ మేకర్స్ సీఈఓ చెర్రీ గారికి నా ప్రత్యేక ధన్యవాదాలు. ఈ సినిమా రెండు పార్ట్స్ కలిపి ఐదు సంవత్సరాలు జీవితాన్ని ఇచ్చిన అందరి గురించి మాట్లాడాలి. ఈ చిత్రం కోసం పనిచేసిన టెక్నీషియన్స్ లో ముందుగా డిఓపి కూబా గారికి, ఆర్ట్ డైరెక్టర్స్ కి, కొరియోగ్రాఫర్స్ కి పేరుపేరునా ధన్యవాదాలు. అలాగే సినిమా కోసం పని చేసిన ఫైట్ కొరియోగ్రాఫర్స్, చంద్రబోసు గారికి, ఇతర భాషలలో లిరిక్స్ రాసిన అందరికీ థాంక్స్. అలాగే నా స్నేహితుడు దేవిశ్రీ ప్రసాద్ గురించి నేను ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. ఎందుకంటే మా జర్నీ 20 ఏళ్ల నుండి ఉంది. నీకు చాలా థాంక్స్. అలాగే ఈ సినిమాలో పనిచేసిన ఆర్టిస్టుల గురించి చెప్పాలి. ముందుగా ఫహద్ ఫజల్ గారు ఎంతో అద్భుతంగా నటించారు. సినిమాలో ఫస్ట్ హాఫ్ పూర్తయిన తర్వాత ఆయన నటన గురించి ప్రత్యేకంగా మాట్లాడుకుంటారు. కేరళ వారు అంతా ఆయనను చూసి గర్వపడే విధంగా నటించారు. అలాగే ఈ సినిమాలో నటించిన రావు రమేష్ గారు, సునీల్ గారు, అనసూయ గారు తదితరులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు. అలాగే ఈ సినిమాలో స్పెషల్ సాంగ్ పర్ఫార్మ్ చేసిన శ్రీలీల ఈ జనరేషన్ లో తెలుగు వారందరూ ఆదర్శంగా తీసుకునే విధంగా ఉంటుంది. తెలుగు వారంతో గర్వించే స్థాయికి మమ్మల్ని తీసుకుని వెళ్లాలని నేను కోరుకుంటున్నాను. అలాగే ఐదు సంవత్సరాల నుండి నాతో కలిసి పనిచేసిన రష్మిక గురించి ప్రత్యేకంగా చెప్పాలి. తను కాకుండా ఇంకా వేరే వారైతే ఈ ఐదు సంవత్సరాలు ఎలా గడిచేదో కూడా నాకు తెలియదు. రెండు రోజులపాటు కనీసం నిద్ర కూడా లేకుండా ఒక్క నిమిషం కూడా లేట్ చేయకుండా పీలింగ్స్ సాంగ్ కోసం పనిచేస్తుంది. తన కళ్ళను చూసి ఆశ్చర్యపోయిన నేను నిద్రపోయావా అని అడిగితే తను లేదు అంది. అది చూసి నాకు ఎంతో బాధ వేసింది. తను అంత ప్రొఫెషనల్ గా ఈ సినిమా కోసం పనిచేస్తుంది. ఈ సినిమా నీకు చాలా గొప్ప పేరు తీసుకుని కోరుకుంటున్నాను. ఇలాంటి అమ్మాయిలతో కలిసి పని చేయాలి అనిపించేలా పని చేశావు. సుకుమార్ గురించి చెప్పాలి అంటే పుష్ప అనేది సుకుమార్ సినిమా. ఈయనను చూసి ఇంత గొప్ప డైరెక్టర్ తెలుగులో ఉన్నాడా అనుకునేలా పనిచేస్తారు. సినిమాను ప్రమోట్ చేయడం కోసం మేము దేశమంతా తిరుగుతుంటే ఆయన మాత్రం సినిమా ఇంకా బాగా వచ్చేలా చేయడానికి కష్టపడుతూనే ఉన్నారు. ఈ సినిమా కోసం అందరూ కష్టపడ్డారు అనడం కంటే తమ జీవితాలను పెట్టేసారు అనడం కరెక్ట్. సుకుమార్ గారు లేకుండా ఇది జరిగేదే కాదు. ఆయన లేకుండా మేము లేము. జీవితంలో అందరూ తమ ఐదు సంవత్సరాల కాలాన్ని ఆయనను నమ్మి పెట్టాము. ఆయన నాతో కలిసి ఆర్య సినిమా చేయకపోతే నేను లేను. ఈ సినిమా నాకోసం ఆడాలని నేను ఎప్పడు అనుకోలేదు. కానీ మూడుసార్లు మాత్రం ఈ సినిమా ఆడాలనుకున్నాను. సుకుమార్ గారి కష్టం చూసి అనుకున్నాను. ఈ సినిమా కోసం మూడు సంవత్సరాలు కష్టపడిన చిత్ర బృందం కోసం సినిమా ఆడాలి అనుకున్నాను. బాహుబలి, ఆర్ఆర్ఆర్ సినిమాలు వచ్చినప్పడు తెలుగువారు ఎంతో గర్వించారు. ఆ తర్వాత పుష్ప సినిమాతో అంతే స్థాయిలో ఉండటంతో తెలుగువారి కోసం ఈ సినిమా ఆడాలి అనుకున్నాను. ఈ సినిమా కోసం మా బెస్ట్ ఇచ్చేసాము. నేను ఇప్పడు ఈ సినిమా గురించి ఎంత చెప్పినా తక్కువ అనిపిస్తుంది. డిసెంబర్ 5వ తేదీన మీకు సినిమా చూశాక ఆ విషయం అర్థమవుతుంది. సుకుమార్ గారు మాట్లాడేటప్పడు నేను చాలా ఎమోషనల్ అయిపోయాను. దేశవ్యాప్తంగా అలాగే ప్రపంచ వ్యాప్తంగా ఈ సినిమాను చూడబోతున్న ప్రేక్షకులందరికీ చెప్తున్నాను, సినిమా తీసింది మేము అయినా తీసింది మీకోసం. ఇది మా గొప్పతనం కాదు, మీ ఆదరణ. ప్రపంచవ్యాప్తంగా సుమారు 12 వేలకు పైగా స్క్రీన్ లలో 80 పైగా దేశాలలో ఈ సినిమా విడుదల కాబోతుంది. ఆరు భాషలలో ఓ పండగ వాతావరణం ఉండబోతుంది. దీనికి ఎంతో గర్విస్తున్నాను. అలాగే ఈ ఈవెంట్ కు సంపూర్ణ మద్దతు తెలిపిన తెలంగాణ పోలీసులకు నా ప్రత్యేక ధన్యవాదాలు. చివరిగా మరొకసారి నా అభిమానులకు థాంక్స్. పుష్ప అంటే ఫ్లవర్ అనుకుంటివా, ఫైర్ అనుకుంటివా, వైల్డ్ ఫైర్" అంటూ ఈ ఈవెంట్ ముగించారు.

# 'సంక్రాంతికి వస్తున్నాం' ఫస్ట్ సింగిల్ గోదారి గట్టు రిలీజ్



విక్టరీ వెంకటేష్, అనిల్ రావిపూడి, శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్లాక్‌బస్టర్ కాంబినేషన్ హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'సంక్రాంతికి వస్తున్నాం'తో అలరించబోతున్నారు. ఇది వారి సక్సెస్ ఫుల్ కొలాబరేషన్ లో హ్యాట్రిక్ మూవీ. దిల్ రాజు సమర్పణలో శిరీష్ నిర్మించిన ఈ చిత్రం మ్యూజిక్ ప్రమోషన్లు మేకర్స్ ఫస్ట్ సింగిల్ గోదారి గట్టు సాంగ్ విడుదల చేయడంతో ప్రారంభమయ్యాయి. గోదారి గట్టు లీడ్ పెయిర్ వెంకటేష్, ఐశ్వర్య రాజేష్ జంటగా అలరించిన రొమాంటిక్ ట్రాక్. భాస్కరభట్ల రచించిన ఈ పాట భార్యాభర్తల మధ్య చిలిపి సరదాలని అందంగా ప్రజెంట్ చేసింది. వారు షేర్ చేసుకునే ఆప్యాయత, ప్రేమను ప్రదర్శిస్తూనే, ఒక బాండింగ్ లో హ్యుమరస్ ఆర్గ్యుమెంట్స్ ని హైలైట్ చేస్తుంది. ఈ పాట జానపదం టచ్ ని కలిగి ఉంది, భీమ్స్ సిసిరోలియో అద్భుతంగా కంపోజ్ చేశారు. రమణ గోగుల యూనిక్ స్టయిల్ మెలోడీకి అదనపు ఆకర్షణ తీసుకొచ్చింది. మధు ప్రియ మెస్మరైజ్ చేసే వాయిస్ పాట ఆకర్షణను మరింత పెంచింది. వెంకటేష్ , ఐశ్వర్య రాజేష్ భార్యభర్తలుగా బ్యూటీఫుల్ కెమిస్ట్రీ షేర్ చేసుకున్నారు. గోదారి గట్టు సాంగ్ సినిమా మ్యూజికల్ ప్రమోషన్‌లకు బ్లాక్‌బస్టర్ బిగినింగ్ అందిస్తూ ఆల్బమ్‌లోని తర్వాతి పాటలపై అంచనాలు పెంచింది.

# 50 రోజుల చేరువలో 'సి 202'



మైటీ ఒక్ పిక్చర్స్ బ్యానర్ పై మనోహరి కె ఎ నిర్మాతగా మున్నా కాశీ హీరోగా నటించి దర్శకత్వం వహించిన హర్రర్ థ్రిల్లర్ చిత్రం 'సి 202' అక్టోబర్ 25న విడుదలై ఆరు వారాలుగా రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రధాన పట్టణాలు అయినా విజయవాడ, విశాఖ పట్నం, ఏలూరు, రాజమండ్రి, కాకినాడ మరియు ఇతర ప్రాంతాల్లో విజయవంతంగా ప్రదర్శింపబడుతోంది. మరో వరం తో 50 రోజుల మైలు రాయిని చేరుకుంటుంది. ఈ సందర్భంగా హీరో దర్శక నిర్మాత మున్నా కాశీ మాట్లాడుతూ "సి 202 చిత్రం అక్టోబర్ 25న రెండు తెలుగు రాష్ట్రాల్లో విడుదల అయింది. మంచి రివ్యూస్ మరియు మౌత్ టాక్ తో ప్రేక్షకుల ఆదరణ పొంది ఆరు వారాలుగా విజయవంతంగా ప్రదర్శింపబడుతోంది. ఇప్పుడు మా చిత్రం ఏడో వరం లోకి ప్రవేశించింది. ఇప్పటికే 50 లక్షల షేర్ వసూళ్లు చేసింది. మరో వారం రోజుల్లో 50 రోజుల మైలురాయి చేరుకుంటుంది. మా సి 202 చిత్రాన్ని ఆదరించిన ప్రేక్షకులకు మా ధన్యవాదాలు. చూడని వారు మీ సమీప థియేటర్ లో నేడే చూడండి" అని తెలిపారు.

# 'వికటకవి' సిరీస్‌ను ఆదరిస్తోన్న ప్రేక్షకులకు ధన్యవాదాలు: రజినీ తాళ్లూరి



డిఫరెంట్ కంటెంట్ తో వెబ్ సిరీస్, సినిమాల తో ప్రేక్షకులను మెప్పిస్తోన్న ఓటీటీ ZEE5. ఈ మాధ్యమం నుంచి సరికొత్త వెబ్ సిరీస్ 'వికటకవి' నవంబర్ 28 నుంచి స్ట్రీమింగ్ అవుతోన్న సంగతి తెలిసిందే. నరేష్ అగస్త్య, మేఘా ఆకాష్ ప్రధాన పాత్రల్లో ప్రముఖ నిర్మాణ సంస్థ ఎస్.ఆర్.టి.ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై ప్రొడ్యూసర్ రామ్ తాళ్లూరి ఈ సిరీస్‌ను నిర్మించారు. డైరెక్టర్ ప్రదీప్ మద్దాలి దీనికి దర్శకత్వం వహించారు. తెలంగాణ బ్యాక్‌డ్రాప్‌తో రూపొందుతోన్న మొట్ట మొదటి డిటెక్టివ్ వెబ్ సిరీస్ ఇదే. విడుదలైన కొన్ని గంటల్లోనే ఈ సిరీస్ 100 మిలియన్ స్ట్రీమింగ్ మినిట్స్ సాధించటం విశేషం. ఈ సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన సక్సెస్‌మీట్‌లో... దర్శకుడు ప్రదీప్ మద్దాలి మాట్లాడుతూ "'వికటకవి' సిరీస్‌ను ఆదరిస్తోన్న ప్రేక్షకులకు హృదయపూర్వక ధన్యవాదాలు. ఈ సిరీస్ అప్పుడే 100 మిలియన్స్ స్ట్రీమింగ్ మినిట్స్‌ను రీచ్ కావటం చాలా సంతోషాన్నిచ్చింది. ఈ జర్నీలో నాకు అండగా నిలిచిన జీ5 టీమ్‌కు థాంక్స్. అలాగే మా రైటర్ తేజగారికి, నా టీమ్‌కు థాంక్స్. వికటకవి సిరీస్‌ను డైరెక్ట్ చేయాలనుకున్నప్పుడు మేకర్స్ అనుకున్న ఔట్ పుట్‌ను ఎక్కడా తగ్గనీయకుండా అనుకున్న బడ్జెట్ లో సిరీస్‌ను పూర్తి చేయటానికి అందరూ ఎంతో సపోర్ట్ చేశారు. మా సినిమాటోగ్రాఫర్ షోయబ్, ఎడిటర్ సాయిబాబుగారు, కాస్ట్యూమ్ డిజైనర్ గాయత్రి, ప్రొడక్షన్ డిజైనర్ కిరణ్, వి.ఎఫ్.ఎక్స్ నాగుగారికి అందరికీ థాంక్స్" అన్నారు. నిర్మాత రజనీ తాళ్లూరి మాట్లాడుతూ "తేజ రాసిన కథ నచ్చడంతో జీ5 వంటి పెద్ద సంస్థ ముందుకొచ్చింది.



# నేను చేసిన అతిపెద్ద తప్పు అదే..

హీరోయిన్ రకుల్ ప్రీత్‌సింగ్ రీసెంట్‌గా గాయపడిన విషయం తెలిసిందే. అయితే.. ఆమె గాయానికి గల కారణం మాత్రం ఎవరికీ తెలీదు. రీసెంట్‌గా ఈ విషయంపై రకుల్ స్పందించింది. తానెందుకు గాయపడిందో ఓ ఇంటర్వ్యూలో వివరంగా చెప్పింది. 'అది అక్టోబర్ 5. ఎప్పట్లాగే ఉదయం జిమ్‌కి వెళ్లాను. 80 కేజీలు లిఫ్ట్ చేశాను. ఉన్నట్టుండి వెన్నులో నొప్పి మొదలైంది. జిమ్‌లో ఇలాంటి నొప్పులు సహజం. అందుకే పట్టించుకోలేదు. ఇంటికెళ్లి, రెడీ అయ్యి షూటింగ్‌కి వెళ్లిపోయాను. నేను చేసిన అతిపెద్ద తప్పే అదే. షూటింగ్ ముగించుకొని రాత్రి ఇంటికి వచ్చాక, నొప్పి అధికమైంది. వంగలేకపోయాను. చివరకు దుస్తులు కూడా మార్చుకోలేకపోయాను. జిమ్‌కి వెళ్లడం ఆపితే తగ్గిపోతుందిలే అనుకొని నాలుగురోజులు జిమ్‌కి గ్యాప్ ఇచ్చాను. నాలుగోరోజు నడుము కింద భాగం మొద్దుబారిపోయింది. బీపీ కూడా డౌన్ అయ్యింది. ఉన్నట్టుండి స్పృహ కోల్పోయాను. ఇంట్లో వాళ్లు హుటాహుటిన హాస్పిటల్‌కి తీసుకెళ్లారు. నేను ఇదంతా ఎందుకు చెబుతున్నానంటే.. జిమ్ చేసేవాళ్లు వెన్ను నొప్పిని తేలిగ్గా తీసుకోవద్దు. అది లైఫ్‌నే ప్రమాదంలో పడేసే ఛాన్సుంది. ఏదేమైనా ప్రస్తుతమైతే నా ఆరోగ్యం కుదుటపడింది. నేను బాగానే ఉన్నాను' అంటూ చెప్పుకొచ్చింది రకుల్.


Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.